విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 281 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం | 30 మే 2024 | పేజీలు : 12 | వెల: 2/-

నీటిలో నైట్రేట్స్..

నలుగురు మృతి..
100 మందికి చికిత్స

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :
విజయవాడ మొగల్రాజుపురంలో కలుషిత నీరు తాగి నలుగురు చనిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 100 మందికి పైగా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్థానికులకు చికిత్స అందిస్తున్నారు. వారం రోజులుగా మొగల్రాజుపురంలో పైపు లైన్ల ద్వారా కలుషిత నీరు సరఫరా అయింది. ఈ నీళ్లు తాగిన

వివరాలు 2లో..

దగ్గర పడుతున్న కౌంటింగ్..

యాక్టివ్ మోడ్‌లోకి చంద్రబాబు.. 31న పవన్‌తో భేటీ

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :
%ఏపీలో ఎన్నికల కౌంటింగ్ రోజు సమీపిస్తోంది. జూన్ నాలుగో తేదీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో విదేశాలకు వెళ్లిన రాజకీయ నేతలు తిరిగొస్తున్నారు. ఈ క్రమంలోనే విదేశీ పర్యటనకు వెళ్లి తిరిగొచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు.. పాలిటిక్స్‌లో యాక్టివ్ అయ్యారు. పోలింగ్ ముగిసిన తర్వాత రిలాక్సింగ్ మోడ్‌లో ఉన్న చంద్రబాబు ఇప్పుడు యాక్టివ్ మోడ్‌లోకి వచ్చేశారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మే 31వ తేదీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు భేటీకానున్నారు.

ఏపీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రిలాక్సింగ్ మోడ్‌లోకి వెళ్లిన పొలిటికల్ లీడర్లు తిరిగి యాక్టివ్ అవుతున్నారు. పోలింగ్ పూర్తైన వెంటనే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి యూరోప్ టూర్‌కు వెళ్లారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ సైతం విదేశాలకు వెళ్లారు. అయితే విదేశీ పర్యటన పూర్తి చేసుకుని తిరిగొచ్చిన టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు యాక్షన్ మోడ్‌లోకి వచ్చారు. జూన్ నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న నేపథ్యంలో.. అమెరికా నుంచి రాగానే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన నారా చంద్రబాబు

నాయుడు.. పలు కీలక అంశాలపై టీడీపీ నేతలకు సూచనలు చేశారు. అలాగే కౌంటింగ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో మే 31న పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో చంద్రబాబు సమావేశం కానున్నారు.

మరోవైపు మే 31వ తేదీన చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ కూడా జరగనుంది. ఇద్దరు నేతలు పోలింగ్ జరిగిన తీరు, ఆ తర్వాత పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం . బీజేపీ నేతలు కూడా అదే రోజు చంద్రబాబును కలవనున్నట్లు సమాచారం. ఇక జూన్ ఒకటో తేదీ జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు తెలుగుదేశం పార్టీ శిక్షణ ఇవ్వనుంది. మరోవైపు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్‌కు సంబంధించి వైసీపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే పోస్టల్ బ్యాలెట్ విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని టీడీపీ నేతలకు చంద్రబాబు సూచించారు. వైసీపీ

వివరాలు 2లో..



ప్రచండ భానుడి ప్రతాపంతో ఢిల్లీ విలవిల!

52.3 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
నీరు వృధా చేస్తే రూ.2వేలు జరిమానా

న్యూఢిల్లీ :**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రచండ భానుడి ప్రతాపానికి ఢిల్లీ విలవిలలాడింది. మధ్యాహ్నం 2.30గంటల సమయంలో ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో ఉష్ణోగ్రత గరిష్ట స్థాయిలో 52.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. ఇదొక రికార్డు. ఢిల్లీతో సహా దేశంలోని పలు ప్రాంతాలు తీవ్రమైన వడగాడ్పులతో అట్టుడికాయి. ఢిల్లీ శివారు ప్రాంతమైన ముంగేష్‌పూర్‌లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదయింది. రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో గతంలో 51.3 డిగ్రీలుగా నమోదైంది. అప్పటికి అదే రికార్డు. ఆ రికార్డును అధిగమించి బుధవారం ఢిల్లీలో 52.3 డిగ్రీలు నమోదు కాగా, మంగళవారం వాయవ్య ఢిల్లీలో 49.9 డిగ్రీలు నమోదైంది.
అత్యధిక వేడిమితో ప్రజలు

వివరాలు 2లో..

తెలంగాణ రాష్ట్ర గీతం నిడివి 2 నిమిషాల 30 సెకన్లు

భావం మారకుండా స్వరకల్పన చేసిన కీరవాణి
తెలంగాణ అధికారిక చిహ్నానికి తుదిరూపం
గీత రచయిత, చిత్రకారులతో సిఎం సమీక్ష
కాకతీయ తోరణానికి మార్పులు సూచించిన రేవంత్
జూన్ 2న ఆవిష్కరణ

హైదరాబాద్? విశ్వం వాయిస్ న్యూస్ :
:తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" గీతాన్ని పలు మార్పులతో ఖరారు చేశారు. తెలంగాణ, అస్థిత్వం, ఆత్మగౌరవం,

వివరాలు 2లో..

ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారు

ఇసిపై వైసిపి నాయకుల విమర్శలపై చంద్రబాబు
కౌంటింగ్ ఏర్పాట్లపై సీనియర్ నాయకులతో చర్చలు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :
వైసిపి ఓటమి ఖాయమైందని, అందుకనే కారణాలు వెతుక్కునే పనిలో నాయకులు ఉన్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఓటమి

వివరాలు 2లో..

సిఎస్ ల సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై సిఎస్ సమీక్ష...

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్: గత డిశంబరు 27 నుండి 29 వరకూ ఢిల్లీలో జరిగిన 3వ జాతీయ చీఫ్ సెక్రటరీల సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్నచర్యలపై బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ సిఎస్ ల సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత శాఖలు సకాలంలో చర్యలు తీసుకుని వెంటనే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా భూమి, ఆస్తులు,విద్యుత్, తాగునీరు,వైద్య ఆరోగ్యం,విద్యా

వివరాలు 2లో..

మళ్లీ అధికారంలోకి వస్తున్నాం..
అందులో ఎలాంటి అనుమానం లేదు: సజ్జల

వారం రోజుల తర్వాత టీడీపీ పీడ రాష్ట్రానికి విరగడ అవుతుందని వ్యాఖ్య
జూన్ 9న సీఎంగా మరోసారి వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని పునరుద్ఘాటన
కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ ఏజెంట్లకు దిశానిర్దేశం

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :
ఆంధ్రప్రదేశ్ లో మరోసారి అధికారంలోకి రాబోతున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కౌంటింగ్ ఏజెంట్ల వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చే విషయంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. జూన్ 9న సీఎంగా మళ్లీ వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని పునరుద్ఘాటించారు. వారం రోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడవుతుందని

వివరాలు 2లో..

జూన్ 3న పవన్ కీలక సమావేశం

వివరాలు 2లో..

ఎడిటర్ వాయిస్

అగ్నిప్రమాదాలు... మానవ తప్పిదాలు!

ఢిల్లిలో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి ఏడుగురు నవజాత శిశువులు మరణించారు.మరో 12 మందిని అగ్ని మాపక దళం వారు రక్షించారు. వేసవి కారణంగా ఏసీ లు, ఇతర కరంట్ సంబంధిత సౌకర్యాల వల్ల విద్యుత్ వాడకం ఎక్కువై షార్టు సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతు న్నారు.

ఒక్క ఢిల్లిలోనే కాక, దేశంలోని ప్రధాన నగరా లన్నింటిలోనూ ఇదే పరిస్థితి. దేశ వ్యాప్తంగా 37 నగరా ల్లో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు మించి ఉందనీ,కొన్ని చోట్ల 50 డిగ్రీలకు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. గృహాల్లో కరంట్ వాడకం పెరగడాన్ని అదేదో తప్ప యినట్టు పరి గణిస్తూ ఉం టారు. ఉక్కపోత కారణంగా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వేసుకోనిదే జీవించడం కష్ట మని ప్రజలు వాపో తున్నారు. అయితే, ఆస్పత్రులు,పెద్ద పారిశ్రామిక సంస్థ ల్లో జనరేటర్లు ఉన్నా, లోడ్ షెడ్డింగ్ తప్పడం లేదం టు న్నారు. దాదాపుగా ఇదే రోజున గుజ రాత్ రాజ్‌కోట్ జిల్లాలో గేమింగ్ జోన్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలతో సహా 27 మంది మరణించారు.

షార్టు సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇది పూర్తిగా మానవ తప్పిదమేననీ, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఉండి ఉంటే ఈ ప్రమాదం సంభవించి ఉండే ది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. రాజ్‌కోట్ ప్రమాదం లో అధికారుల తీరుపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించే భవన ప్రారంభానికి హాజరై నట్టు ఆధారాలు ఉన్నా యనీ, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు లేకుండా గేమింగ్ కార్యక్ర మానికి అనుమతి ఎలా ఇచ్చా రని అధికారులను హైకోర్టు తీ వ్రంగా మందలించింది. ఈ రెండు ప్రమా దాల్లో మా నవ తప్పిదం స్పష్టంగా క నిపిస్తోంది. చాలావరకు మానవ తప్పి దాల వల్లనే అగ్ని ప్రమాదాలు సంభ విస్తుంటాయన్నది జగద్విదితం.

ఆస్పత్రుల్లో ప్రమా ణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి ఆస్పత్రిలో అగ్ని మాపక యంత్రాలు ఉండాలి. ఆస్పత్రులే కాదు, పెద్ద ఫ్యాక్టరీలు, కర్మా గారాల్లో అగ్నిమాపక యూనిట్లు ఉండాలి, వాటికి లైసెన్స్‌లు జారీ చేసేటప్పుడు ఇవన్నీ తనిఖీ చేసి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి. కోల్‌కతాలో ఆ మధ్య ఇదే మాది రిగా షార్టు సర్క్యూట్ వల్ల ఘోరమైన ప్రమాదం సంభ వించింది. అగ్ని ప్రమాదాల్లో అధిక భాగం మాన వ తప్పిదాలేనని స్పష్టంగా తేలుతోంది. ముని సిపల్ ,కార్పొరేషన్ కార్యాల యాల్లో అవినీతి కారణంగానే నిర్వాహకులు సులభంగా నో అబ్జెక్షన్ సర్టిఫి కెట్లను సంపాదించగలు గుతున్నా రన్నది. బహిరంగ రహస్యం. అన్ని చోట్లా ఇదే కారణం గా ఫైర్ సేఫ్టీ చర్యలను గాలికి వదిలేసి విశృం ఖలంగా అనుమతులు ఇస్తున్నారన్నది బహిరంగ రహస్యం. కరోనా సమయంలో విజయవాడలోని ఒక ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించి రోగులు పలు వురు మర ణించారు.

ఫ్యాక్టరీల్లో, పరిశ్రమల్లో సంభ వించే ప్రమా దాలు వేరు.ఆస్పత్రుల్లో జరిగే ప్రమా దాలు వేరు. ఆస్ప త్రుల్లో సిబ్బంది ఎక్కువ మంది ఉంటారు. పర్యవేక్షణ ఎక్కువ ఉంటుంది. అయినా ప్రమాదాలు సంభవి స్తున్నా యంటే మానవ నిర్లక్ష్యమే కారణమని స్పష్టం అవుతోంది. ఆస్పత్రుల్లో వైద్యు లనూ, ఇతర సిబ్బందిని సస్పెండ్ చేసినంత మాత్రాన పోయిన పిల్లల ప్రాణాలు తిరిగి వస్తాయా? ఈ సస్పె న్షన్లన్నీ తాత్కా లికమే. పిల్లల భద్రత విషయంలో తల్లితండ్రులకే కాదు, సమాజంలో అందరికీ బాధ్యత ఉంది.పిల్లలను స్కూలు నుంచి తీసుకుని వచ్చే వ్యాన్‌లు ప్రమాదాలకు గురవు తున్న సంఘటనలు ఎన్నో ఉంటున్నాయి.

అన్నింటికన్నా అగ్నిప్రమాదాలు తీవ్రమైనవి. వీటిని నివారించేందుకు ఎక్కడికక్కడ చర్యలు తీసుకోవాలి. ఢిల్లిలో జరిగిన ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బందే కాకుండా,స్థానికులు సాయం అందించడం వల్ల అగ్ని కీలల్లో చిక్కుకున్న పిల్లలు బయటపడ్డారు. అగ్నిప్రమా దాల నివారణకు ఆస్పత్రులపై తరచు తనిఖీలను నిర్వహించాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

జూన్ 3న పవన్ కీలక సమావేశం

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

దిశ, వెబ్ డెస్క్: ఏపీలో మే 13న ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ పోలింగ్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో రాష్ట్రంలో భారీగా పోలింగ్ శాతం నమోదు అయింది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు కానున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జనసేన కౌంటింగ్ ఏజెంట్లతో జూన్ 3న సమావేశం కానున్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి దిశానిర్దేశం చేయనున్నారు. మంగళగిరిలో పార్టీలో ఏజెంట్లతో సమావేశం నిర్వహించి.. ఆ తర్వాత రోజు అక్కడి నుంచే ఫలితాల సరిళిని పరిశీలించనున్నారు. ఇక రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఎన్నికల్లో పోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో కూటమికే ఏపీ జనం పట్టంకట్టనున్నారని కేంద్రహోంమంత్రి అమిత్ షా సైతం ప్రకటించారు. దీంతో కూటమి నేతల్లో ఫుల్ జోష్ నెలకొంది.

మరో ఏడు మాసాల దాకా యుద్ధం కొనసాగిస్తాం

నెతన్యాహు ప్రభుత్వ హూంకరింపు దాడులు ఆపాలంటూ భద్రతామండలిలో అల్జీరియా తీర్మానం

గాజా :గాజాపై దాడులను తక్షణమే ఆపాలని అంతర్జాతీయ సమాజం చేస్తున్న డిమాండ్‌ను బేఖాతరు చేస్తున్న నెతన్యాహు ప్రభుత్వం ఈ యుద్ధం కనీసం ఈ ఏడాది చివరి దాకా కొనసాగుతుందని హూంకరించారు. ఆదివారం రాత్రి పశ్చిమ రఫాలోని తెల్ అల్ సుల్తాన్‌లో సహాయక శిబిరంపై సాగించిన ఊచకోతపై ప్రపంచవ్యాపితంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ హత్యలను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో అల్జీరియా ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించింది. మరోవైపు 'ఆల్ ది ఐస్ ఆన్ రఫా' హ్యాష్ ట్యాగ్ సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతోంది. అక్కడ జరుగుతున్నది యుద్ధం కాదని, మారణహోమమని నిరసనకారులు నినదించారు. ఇజ్రాయిల్‌కు అతి పెద్ద మద్దతుదారుగా ఉన్న అమెరికా రఫాలోని సహాయక శిబిరంపై దాడి తరువాత కూడా ఇజ్రాయిల్ రెడ్ లైన్ దాటలేదని, ఎప్పటిలాగే ఆ దేశానికి తన మద్దతు కొనసాగుతుందని చెప్పింది. అమెరికా సామ్రాజ్యవాదం దన్ను చూసుకునే నెతన్యాహు ఇంతగా రెచ్చిపోతున్నాడు. ఈ యుద్ధం కనీసం మరో ఏడు మాసాల పాటు కొనసాగుతుందని నెతన్యాహు జాతీయ భద్రతా సలహాదారు జాచి హనెగ్బి అధికారికంగా వెల్లడించారు. గాజా, ఈజిప్టల మధ్య ప్రాంతమైన ఫిలడెల్ఫియా కారిడార్ 75శాతం మిలటరీ అదుపులోకి వచ్చిందని చెప్పారు.

మంగళవారం జరిగిన భద్రతా మండలి సమావేశంలో అల్జీరియా రాయబారి అమోర్ బెంజ్జామా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. తక్షణమే కాల్పుల విరమణ అమలు చేయాలని, రఫాపై అన్ని రకాల దాడులను నిలిపివేయాలని తీర్మానం కోరుతోంది. పైగా గాజాలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే అక్కడ మానవతా సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరింది. పౌరులపై, మౌలిక వసతులపై విచక్షణారహితంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించింది. అల్జీరియా అభ్యర్థన మేరకు భద్రతా మండలి అత్యవసరంగా మంగళవారం సమావేశమైంది.

రఫాలోకి ఇజ్రాయిల్ ట్యాంకులు

రఫాతో సహా మొత్తంగా గాజాపై దాడులను ఆపేందుకు అంతర్జాతీయ సమాజం తర్జన భర్జనలు పడుతుంటే మరోపక్క ఇజ్రాయిల్ బుధవారం ఉదయం కూడా రఫావ్యాప్తంగా దాడులు జరిపింది. రఫాలోకి ఇజ్రాయిల్ ట్యాంకులు చొచ్చుకు పోతున్నాయని ప్రత్యక్ష సాక్షులు, పాలస్తీనా భద్రతా వర్గాలు తెలిపాయి. బయటకు ఎవరైనా వస్తే ఇజ్రాయిల్ డ్రోన్‌లతో కాల్చేస్తున్నందున ప్రస్తుతం ప్రజలు ఇళ్ళలోపలే వుంటున్నారని అక్కడి నివసిస్తున్న అబ్దుల్ ఖతీబ్ తెలిపారు. బదర్ శిబిరాన్ని, రఫాకు పశ్చిమంగా గల జురోబ్ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నారని పాలస్తీనా వర్గాలు తెలిపాయి. మంగళవారం 13 మంది బాలికలు, మహిళలతో సహా 21మంది పాలస్తీనియన్లు మరణించారు. రఫాలోని అల్‌మవాసి ఏరియాలోని నిర్వాసితుల శిబిరంపై ఈ దాడులు జరిగాయని పాలస్తీనా భద్రతా వర్గాలు తెలిపాయి. ఆర్మీ ఆదేశాల మేరకే నిర్వాసితులు అక్కడకు వచ్చి తలదాచుకున్నారు. ఇప్పుడు అక్కడ కూడా ఆర్మీ దాడులు జరిపింది. రఫా వ్యాప్తంగా కమ్యూనికేషన్, ఇంటర్‌నెట్ సేవలు పూర్తిగా స్తంభించాయి. ప్రస్తుతం ఫిలడెల్ఫి కారిడార్‌పై మిలటరీ పట్టు సాధించింది. ఆ కారిడార్ పశ్చిమంగా లోపలకు ట్యాంకులు దూసుకువెళుతున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. గతంలో ఉత్తర, సెంట్రల్ గాజా ప్రాంతాలపై దాడి చేసినపుడు రఫా నగరాన్ని సురక్షితమైన జోన్‌గా ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. దాంతో గాజాలో దాదాపు సగానికి సగం మంది నిర్వాసితులు అక్కడకే చేరుకున్నారు. ఇప్పుడు అక్కడే దాడులు మొదలవడంతో ప్రాణనష్టం విపరీతంగా వుంటోంది. దాడులు మొదలైన తర్వాత దాదాపు 10లక్షల మంది రఫాను వీడినట్లు తెలుస్తోంది.

రోజుకు 500 ట్రక్కులకు పైగా ఆహారం అవసరమవుతుండగా, గత మూడు వారాల్లో కేవలం 170 ట్రక్కుల సాయం మాత్రమే అందిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. సమీప భవిష్యత్తులో రఫా క్రాసింగ్‌ను తెరిచే అవకాశాలు కనిపించడం లేదని పాలస్తీనా ఆరోగ్య మంత్రి చెప్పారు. నిత్యావసరాలు, మందులు సరఫరాలకు ఈ క్రాసింగ్ కీలకం.

నీటిలో నైట్రేట్స్..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిఒక్కరు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడ్డారు. దీంతో ఉన్నతాధికారులు కలుషిత నీరును సేకరించి పరిశీలించారు. నీటిలో నైట్రేట్స్ కలిసినట్టు భావిస్తున్నారు. ఈ మేరకు మొగల్రాజుపురానికి నీటి సరఫరాను నిలిపివేశారు. పైపు లైన్ల ద్వారా వచ్చిన నీళ్లు తాగొద్దని సూచించారు.ట్యాంకర్ ద్వారా ప్రతి ంటికి మంచి నీళ్లు అందజేస్తున్నారు. ఇక కలుషిత నీటి ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. ఆరు అధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరు అధికారుల షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

దగ్గర పడుతున్న కౌంటింగ్..

(మొదటిపేజీ తరువాయి)

నేతలు ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారని చంద్రబాబు విమర్శించారు. మరోవైపు జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా జూన్ మూడో తేదీన పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నట్లు తెలిసింది. మే 31వ తేదీన చంద్రబాబుతో సమావేశం కానున్న పవన్ కళ్యాణ్.. పోలింగ్ సరళి మీద, కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చిస్తారు. అనంతరం జూన్ మూడో తేదీన మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ సమావేశం అవుతారని జనసేన వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అప్రమత్తంగా ఉండాల్సిన తీరుపై పవన్ వివరించే అవకాశం ఉంది.

ప్రచండ భానుడి ప్రతాపంతో ఢిల్లీ విలవిల!

(మొదటిపేజీ తరువాయి)

అల్లాడిపోతుండడంతో నగరంలో విద్యుత్ డిమాండ్ కూడా బాగా పెరిగింది. మరోవైపు నీటి కొరత కూడా తీవ్రంగానే వుంది. దేశ రాజధాని చరిత్రలోనే మొదటిసారిగా బుధవారం విద్యుత్ డిమాండ్ 8,300 మెగావాట్ల మార్కును దాటింది.. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ప్రాంతాలకు నీటి సరఫరాను పెంపొందించేందుకు గాను చాలా ప్రాంతాల్లో నీటి సరఫరాలను నియంత్రించినట్లు ఢిల్లీ జల వనరుల శాఖ మంత్రి అతిషి చెప్పారు. ఎవరైనా నీటిని వృధా చేసినట్లు వెల్లడైతే రూ.2వేల వరకు జరిమానా విధిస్తామని కూడా హెచ్చరించారు.

కారణమేంటంటే

%రాజస్థాన్ నుండి వీచే వేడిగాలులు మొట్టమొదటగా తాకేది ఢిల్లీ శివారు ప్రాంతాలేనని అందువల్ల ఇక్కడ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి ప్రాంతీయ విభాగ అధిపతి కుల్‌దీప్ శ్రీవాత్సవ మీడియాతో చెప్పారు. అసలే వాతావరణ పరిస్థితులు అత్యంత దుర్భరంగా వున్నాయని, దానికి తోడు రాజస్థాన్ నుండి ఆ వేడి గాలులు కూడా తోడవడంతో ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు విలవిల్లాడిపోయాయని చెప్పారు.

ఎలాంటి నిర్మాణాలు లేని ఖాళీ బహిరంగ ప్రదేశాల్లో రేడియేషన్ బాగా ఎక్కువగా వుంటుందని, నేరుగా సూర్యరశ్మి నేలను తాకడం, ఎక్కడా నీడన్నది లేకపోవడంతో ఇటువంటి ప్రాంతాలు అసాధారణమైన వేడిమిని నమోదు చేస్తాయని స్కైమెట్ వెదర్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ పలావత్ చెప్పారు. పశ్చిమ ప్రాంతాల నుండి బలమైన గాలులు వీయడం, పైగా నగర శివార్లు కావడంతో ముందుగా ఈ ప్రాంతాలు ప్రభావితమవుతాయని, విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని చెప్పారు.

వడగాడ్పులతో ఉక్కిరిబిక్కిరి

ఉత్తర, మధ్య భారత దేశంలోని పలు ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారాయి.. రాజస్థాన్‌లోని చురులో, హర్యానాలోని సిర్సాలో ఉష్ణోగ్రతలు 50డిగ్రీలు దాటాయి. చురులో 50.5, సిర్సాలో 50.3 డిగ్రీలు నమోదయ్యాయి. ఢిల్లీలో సాధారణం కన్నా ఏకంగా 9డిగ్రీలు అధికంగా నమోదయింది. ఢిల్లీలోని ముంగేష్‌పూర్, నరేలా ప్రాంతాల్లో 49.9, నజఫ్‌గర్‌లో 49.8 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు ఐఎండి అధికారులు తెలిపారు. బంగాళాఖాతం నుండి తేమతోకూడిన గాలులు వీయడం వల్ల గురువారం నుండి కాస్త వేడి తగ్గే అవకాశం వుందని తెలిపారు.

సిఎస్ ల సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై సిఎస్ సమీక్ష...

(మొదటిపేజీ తరువాయి)

శాఖలకు సంబంధించి సిఎస్ ల సమావేంలో చర్చించిన ధీమ్ అరాలపై చర్యల నివేదికను నీతి ఆయోగ్ కు సమర్పించాల్సి ఉందని కావున త్వరితగతిన సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూలై మాసంలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరగనున్నందని ఆసమావేశంలో గత సిఎస్ ల సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్నచర్యలపై సమీక్షించనున్నారని పేర్కొన్నారు. ఐదు విభాగాలకు సంబంధించి 117 యాక్సనబుల్ పాయింట్స్ పై ఆయా శాఖలు చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు.కాగా ఇప్పటి వరకూ 43 అంశాలపై చర్యలు తీసుకోగా,మరో 60 అంశాలకు సంబంధించి చర్యలు ప్రారంభించారని,17 అంశలాపై ఇంకా చర్యలు చేపట్టాల్సి ఉందని,7 అంశాలపై ఆయా శాఖల నుండి సమాధానాలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. అంతేగాక ఐటి మరియు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సుకు సంబంధించి 28 అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ డా.జవహర్ రెడ్డి ఆయా శాఖల కార్యదర్శులను ఆదేశించారు.

అంతకు ముందు పలు అంశాలపై చర్చిస్తూ ముఖ్యంగా తాగునీటికి సంబంధించి పాఠ్యాంశాలల్లో ఒక ప్రత్యేక చాప్టర్ ను పెట్టాల్సిన అవసరం ఉందని దానివల్ల విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరికీ తాగునీటి సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన ఏర్పడి నీటిని పొదుపు చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు.అదే విధంగా తాగునీటి సోర్సులను జియో ట్యాంగింగ్ తో అనుసంధానం చేసే అంశంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పగటి సమయంలో సోలార్ విద్యుత్ తో వివిధ సింగిల్ విలేజ్ తదితర రక్షిత మంచినీటి సరపరా పథకాల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు వీలుగా తగిన కార్యాచరణ చర్యలు తీసుకోవాలని రక్షిత మంచినీటి సరఫరా మరియు మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన అంశంపై మాట్లాడుతూ సమాజం నుండి క్షయ,టిబి,బోధకాలు వ్యాధులను పూర్తిగా రూపుమాపేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

ఈసమావేశంలో రాష్ట్ర ప్రణాళికశాఖ కార్యదర్శి గిరిజా శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత శాఖల వారీగా అంశాల్లో తీసుకున్న,తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ఈసమావేశానికి ఇంధన,వైద్య ఆరోగ్య,వ్యవసాయ,ఆర్థిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె.విజయానంద్,యం.టి.కృష్ణబాబు,గోపాల కృష్ణ ద్వివేది,ఎస్ఎస్ రావత్,జల వనరులు,పిఆర్ అండ్ఆర్డి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,ఐటి శాఖ కార్యదర్శి కె.శశిధర్ తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.అలాగే ఈసమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

చెందితే ఏమి చెప్పాలో తెలియక ఎన్నికల సంఘాన్ని బూచిగా చూపెడుతున్నారని విమర్శించారు. కౌంటింగ్ సమయంలో ఘర్షణలు సృష్టించే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా నాయకులు, ఏజెంట్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అమెరికా నుండి తిరిగి వచ్చిన తరువాత హైదరాబాద్‌లోని తన నివాసంలో సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. అలాగే నేరుగా వీడియో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. కౌంటింగ్ సరళిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ల సమావేశం అవ్వాలని నిర్ణయించారు. జూన్ ఒకటో తేదీన జోనల్ స్థాయిలో ఎలక్షన్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వాలని నేతలను ఆదేశించారు. వీటికి సంబంధించి వెంటనే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ రోజు బందోబస్తుపై ఎన్నికల సంఘం, డిజిపికి లేఖ రాయాలన్నారు. 175 నియోజకవర్గాలకు 120 మంది పరిశీలకులను నియమించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేయాలన్నారు. అలాగే కీలకమైన పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఏజెంట్లు, నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం నాడు చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బిజెపి నేతలు కలిసి చర్చించుకునే అవకాశం ఉందని తెలిసింది. ఎన్నికల అనంతరం హింస జరిగిన ప్రాంతాల్లో నాయకులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, రక్షణ అంశాలపై పోలీసు శాఖను ప్రత్యేకంగా కోరాలని అక్కడి పార్టీ నాయకులకు సూచించారు. వైసిపి నాయకులకు ఓటమి అర్థమైందని, జూన్ 4న స్పష్టంగా తెలుస్తుందని, రెచ్చగొట్టే అంశాలపై అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఏజెంట్లు లేకుండా చేయాలనే ఉద్దేశంతో పెద్దయెత్తున కేసులు నమోదు చేశారని, కీలకమైన ప్రాంతాల్లో కౌంటింగ్ ముందురోజు కూడా కేసులు నమోదు చేయించి బెదిరింపులకు దిగే అవకాశం ఉందని, అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర గీతం నిడివి 2 నిమిషాల 30 సెకన్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిబింబించేలా 6 నిమిషాల నిడివితో ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన ఈ గీతాన్ని రెండు నిమిషాల 30 సెకన్లకు కుదించారు. తెలంగాణ ఔన్నత్యం, భావం, భావోద్వేగం దెబ్బతినకుండా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా సులువుగా రూపొందించారు. ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి ఈ గీతానికి స్వరకల్పన చేశారు. అలాగే తెలంగాణ అధికారిక చిహ్నం తుది రూపం ఖరారైంది. ప్రముఖ చిత్రకారులు రుద్ర రాజేశం తయారు చేసిన 12 చిహ్నాల్లో ఒక దాన్ని ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్‌లో అధికారిక చిహ్నం, రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎంపిక చేసిన చిహ్నంలో కొన్ని మార్పులు చేయాలని సిఎం వారికి సూచించారు. గత చిహ్నంలో రాజరిక ముద్రలకు ప్రతీకగా ఉన్న, కాకతీయ తోరణాన్ని మార్చి ప్రత్యామ్నాంగా ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమం, త్యాగధనుల బలిదానాలు ప్రతిబింబించేలా కొత్త రూపాన్ని చేర్చనున్నారు. చార్మినార్, మూడు సింహాలు, జాతీయ జెండాలోని మూడు రంగులు మొదలైనవి యధాతథంగా ఉండనున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జయజయహే గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, అద్దంకి దయాకర్, సిఎం సలహాదారు వేం నరెందర్‌రెడ్డి, జెఎసి నేత రఘు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అధికారంలోకి వస్తున్నాం..

అందులో ఎలాంటి అనుమానం లేదు: సజ్జల

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నా తాము మాత్రం ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాల జోలికి వెళ్లడం లేదని చెప్పారు.అయితే కౌంటింగ్ రోజు పార్టీ ఏజెంట్లంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల ఏజెంట్ల ఆటలు సాగనివ్వరాదని పేర్కొన్నారు.

చినకొండేపూడి 2లో ఆరోగ్యం పై అవగాహన సదస్సు

సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక :తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా అందజేశారు. వేసవిలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని బయటకు వెళ్లేటప్పుడు శరీరానికి లేత రంగు దుస్తులు ధరించి తలకు రుమాలు కానీ టోపీ గాని ధరించి బయటకు వెళ్లాలని గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, బీపీ ,షుగర్ తో బాధపడుతున్న వారు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు, హెచ్ ఎస్ సుధాకర్, ఎం ఎల్ హెచ్ పి అరుణ, ఏఎన్ఎం కృష్ణవేణి ,ఆశాలు సీతమ్మ ,ఆశాజ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

సీతానగరంవిశ్వం వాయిస్ దినపత్రిక: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో వున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లోప్రి ఎ సి ఎస్) ఖరీఫ్ సాగు లో రైతులకు ఉపయోగపడే వరి విత్తనాలు సాంబ ,పియల్ రకాలు అందుబాటులో ఉన్నాయి.రైతులు బయట దొరికే నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా సొసైటీ లద్వారా విత్తనాలు, ఎరువులు వాడుకొని ,అధిక దిగుబడులు పొందాలని సంబంధిత వ్యవసాయ అధికారులు తెలిపారు.

విదేశీ విద్య సేవలను వినియోగించుకోండి

బి ఆదిత్య విద్యాసంస్థల అధినేత శేషారెడ్డి

కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్
విదేశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కైలార్క్ అందించే సేవలను వినియోగించుకోవాలని కాకినాడ ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి సూచించారు బుధవారం కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద స్కైలార్క్ కార్యాలయాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతంలో ఉన్న విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించే వారికి మెరుగైన విద్యను అందించాలని శేషారెడ్డి సూచించారు. విదేశీ విద్య వల్ల కలిగే ప్రయోజనాలు కూడా వారికి వివరించాలని శేషారెడ్డి సూచించారు. స్కైలార్క్ సంస్థ డైరెక్టర్, ప్రిన్సిపల్ కన్సల్టెంట్ డాక్టర్ సతీష్ రాజ్ కూచిపూడి మాట్లాడుతూ తమ తండ్రి సుమారు 22 ఏళ్ల క్రితం విశాఖలో ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించి సుమారు 12వేల మంది విద్యార్థులను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేని విశ్వవిద్యాలయాల్లో చేర్చి వారి ఉన్నత స్థితికి ఎంతో సహకరించామన్నారు. తామే ప్రవేశ పరీక్షల కోచింగ్, (ఐఈఎల్టిఎస్, టోఫెల్, పిటిఈ, జిఆర్ఈ), యూనివర్సిటీ అడ్మిషన్లు, స్కాలర్ షిప్పులు, ఎడ్యుకేషన్ లోన్లు, వీసా, వసతి అలాగే పోస్ట్ డిపార్చర్ సపోర్టుతో సహా ఎండ్ టు ఎండ్ సేవలను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రవర్తన విశ్లేషించి అర్థం చేసుకుని సలహా ఇచ్చి విద్యార్థులను ఉన్నత దశలో తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. విదేశీ విద్యను అభ్యసించే వారికి తమ స్కైలార్క్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని సతీష్ రాజ్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీఈవో కె నాగచందన, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్, బ్రాంచ్ ఇంచార్జ్ ప్రవీణ్, రేవతి, ప్రియాంక, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

రఘుదేవపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం

సీతానగరంవిశ్వం వాయిస్ న్యూస్:
తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం హైస్కూల్ నందు సీతానగరం మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు ఆద్వర్యంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ప్రత్యేక వైద్యులపర్యవేక్షణలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్. రాజు,సి హెచ్ ఓ వెంకటరత్నం, హెచ్ వి కృప,హెచ్ ఎస్ సుధాకర్,ఎం ఎల్ హెచ్పీలు, ఏ ఎన్ ఎం లు,ఆశాలు,పాల్గొన్నారు.

పాఠశాల పున: ప్రారంభం రోజునే ప్రతి విద్యార్థి

చేతిలో విద్యా కానుక

డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మదుసూధనరావు...

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:వచ్చే నెల 12న పాఠశాల పునఃప్రారంభం రోజునే ప్రతి విద్యార్థి చేతిలో విద్యాకానుక అందజేసే విధంగా రాష్ట్ర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారని డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మదుసూధనరావు తెలిపారు. మండల కేంద్రమైన రాయవరం లో శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యాకానుక%-%5 స్టాక్ పాయింట్‌ను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీసీ మదుసూధనరావు మాట్లాడుతూ జిల్లాలో 22 మండలాల్లో మండల స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో పాటుగా, విద్యాకానుక%-%5 స్టాక్‌ను సక్రమంగా, సమర్థవంతంగా పాఠశాలలకు చేరవేసేందుకు మండల స్థాయిలో ప్రతీ కాంపొనెంట్‌కు ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే పాఠశాల స్థాయిలో కూడా కమిటీల ఏర్పాటుకు ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. విద్యాకానుక%-%5లో భాగంగా జిల్లాలో మండల స్టాక్ పాయింట్లకు పూర్తి స్థాయిలో నోట్ బుక్, బెల్టులు చేరుకున్నాయన్నారు. సింగిల్ రూల్, బ్రాడ్ రూల్, వైట్ మరియు 6.62లక్షల నోట్ పుస్తకాలు, 66,549 బెల్టులు చేరుకున్నాయన్నారు. అలాగే పాఠ్య పుస్తకాలు దశల వారీగా మండల స్టాక్ పాయింట్లకు చేరుకుంటున్నాయన్నారు. 51,897 మంది బాలికలకు 47,729 మంది బాలురకు షఉలు, 11,557 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు, 99,232 వంతున యూనిఫామ్స్, స్కూల్ బ్యాగ్స్ మండల స్టాక్ పాయింట్లకు చేరుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి వచ్చిన సమాచారం మేరకు జూన్ 5వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో విద్యాకానుక%-%5 మెటీరియల్ చేరుకుంటుందన్నారు. జిల్లాలో మండల స్టాక్ పాయింట్లను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు మండల విద్యాశాఖాధికారులకు పలు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. మండల స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారులు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణలకు పలు సూచనలు చేశారు. అంతకు మందుగా ఏపీసీ మదుసూధనరావు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మనబడి నాడు%-%నేడు పనులపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నాడు%-%నేడు పనుల ప్రగతిపై సమీక్ష చేపట్టారు. ఏపీసీ వెంట సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏఎంవో పి.రాంబాబు, సైట్ ఇంజనీర్ సూర్యనారాయణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎస్.రామారావు, అకౌంటెంట్ సత్యనారాయణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎ.కృష్ణమూర్తి, సీఆర్పీలు కె.రాములు, వై.లక్ష్మీవీర్రాజు, వి.సీతాధనలక్ష్మి, కె.నీనాసిరి తదితరులున్నారు.

కిషోర బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలి..

రుతు పరిశుభ్రతపై అవగాహన.. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం... ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎ. గజలక్ష్మి..

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్
కిశోర బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలని, మహిళలు వారి వ్యక్తి గత పరిశుభ్రత చాలా అవసరమని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఏ. గజలక్ష్మి అన్నారు. బుదవారం ప్రపంచ రుతు పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన రాయవరం అంగన్వాడి కోడ్ 1 వద్ద మహిళలు, యువతులకు వారి వ్యక్తిగత పరిశుభ్రత, వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారం జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే, ముఖ్యంగా వారు రుతు క్రమ సమయంలో పరిశుభ్రత పాటించడం చాలా అవసరమని అన్నారు. అలాగే వారు మంచి పౌష్టికాహారం తీసుకుంటూనే ఆరోగ్యంగా ఉంటారని, కావున ప్రతి మహిళ పరిశుభ్రతతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. 8ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా సి హెచ్ ఓ (ఎం ఎల్ హెచ్ పి) స్వాతి మాట్లడుతూ కిషోర్ బాలికలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. అంతేగాకుండా ప్రతినెలలో జరిగే రుతుక్రమంపై అపోహలు ఉండకూడదన్నారు. రక్తహీనత లేకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునీత, విష్ణు, మాణిక్యం, సింహాచలం, సచివాలయ మహిళా పోలీసులు సురేఖ, సత్యవేణి, ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్ లు తదితరలు ఉన్నారు.

లింగోలు వారి రజస్వల వేడుకలో పలు రాజకీయ పార్టీ నాయకుల సందడి



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
(29-05-2024) అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు, ఎ. వేమవరం గ్రామ వాస్తవ్యులు లింగోలు అన్నవరం(పండు), శ్రీమతి నాగ పావని దంపతుల జేష్ఠ కుమార్తె చి.ల.సౌ. హర్షిక రజస్వల వేడుకకు హాజరై చిరంజీవి ని ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు..ఈ వేడుకలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, సన్నవిల్లి సర్పంచ్ చిక్కం పెదబాబు, మాజీ జడ్పీటీసీ అధికారి బాబ్జిజయలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, కొలిశెట్టి బాబులు, వేమన సూరిబాబు, యెర్రీకోన నానాజీ ఇంకా జిల్లా బి. జె. పి.అధ్యక్షులు యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు యండురి బ్లడ్ బ్యాంక్ చైర్మన్ యండూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- తహసీల్దార్ వి. రామకోటేశ్వరరావు, ఎస్ఐ టి.రామకృష్ణ

కరప, విశ్వంవాయిస్ న్యూస్:
గెలుపు, ఓటములు ఎవరిపక్షాన ఉన్నా రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు సంమయనం పాటించ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వి. రామకోటేశ్వరరావు, ఎస్ఐ టి.రామకృష్ణ హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఉప్పలంక, గొర్రిపూడి, యండమూరు, వేళంగి, అరట్లకట్ట గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల నాల్గో తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో బెట్టింగ్‌లు, గొడవలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. అనుమతులు లేకుండా ఎటుంటి ఊరేగింపులు జరపటంకానీ, బాణాసంచా కాల్చడంకానీ చేయరాదన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వి.సూరిబాబు, ఆర్ఎస్ఐ పేపకాయల మాచర్రావు, ఆయా గ్రామాల కార్యదర్శులు పి.వీరభద్రరావు, పి.శ్రీనివాసరావు, వి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత వెరీ 'స్ట్రాంగ్'

..పర్యవేక్షించిన ఆర్వో

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లను కాకినాడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు బుధవారం సందర్శించారు. రోజువారి తనిఖీల్లో భాగంగా స్ట్రాంగ్‌రూమ్‌ల తనిఖీకి వెళ్ళిన ఆర్వో వెంకటరావు అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత తోపాటు సీసీకెమేరాల నిఘా కూడా ఏర్పాటు చేశామన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లను ఇద్దరు గెజిటెడ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. అనంతరం ఎన్నికల కౌంటింగ్ సెంటర్‌ను కూడా ఆయన సందర్శించారు. అక్కడ కల్పిస్తున్న ఏర్పాట్లు, సదుపాయాలను పరిశీలించారు. ఆయన వెంట పలువురు ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

కోరుకొండలో ఎస్పీ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్.

- అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు- సీఐ నాగ మురళి.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ మురళి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏ ఆర్ పార్టీ మాక్ డ్రిల్ నిర్వహించి ఆందోళనకారులు అవాంఛనీయ సంఘటన పాల్పడితే పోలీసులు దశలో భారీగా వారిని ఎలా అదుపు చేస్తారో ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించారు. బుధవారం కోరుకొండ ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద కోరుకొండ సిఐ,ఎస్ఐ ఆధ్వర్యంలో మాక్ డీల్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను దృష్టిలో పెట్టుకొని, ముందస్తుగా జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ఎన్నికల సంఘం గట్టిగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడానికి భారీగా పోలీసులు రప్పించి మాక్ డ్రిల్ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఆందోళనకారులు ఆందోళన చేస్తున్నప్పుడు పోలీసులు, ప్రత్యేక బలగాలు ఆ ప్రాంతానికి చేరుకొని ఇద్దరి మధ్య జరిగే సంఘర్షణలో పోలీసు వారి హెచ్చరికల నుండి దశలవారీగా బాష్పవాయువు ఉపయోగించడం అనంతరం కాల్పులు, గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం తరలింపు వంటి అంశాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ మురళి మాట్లాడుతూ జూన్ 4వ తేదీన కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తీసుకుంటున్న చర్యను ప్రజలకు వివరించారు. జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలతో పాటు బాణాసంచా కాల్చడానికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ పార్టీ ఏఎస్ఐ జి శ్రీనివాస్, ఎమ్ హరి ప్రసాద్, గోకవరం ఎస్ ఐ కే నాగరాజు, సీతానగరం ఎస్సై పి రామకృష్ణ, కోరుకొండ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ మే / 30/ 2024

04

www.viswamvoice.com

అప్పుల ఊబిలో.. పంచాయతీ కార్యదర్శులు

- ఖాళీగా గ్రామ పంచాయతీల ఖాతాలు
- పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు
- పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు
- కార్యదర్శులపై పని భారం

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:
ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు,బోరు మరమ్మతులు,ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు షాడ్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్నాయి.సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది.

వారికి నిధులు, విధులపై స్పష్టత లేక.. రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధికారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమౌతోంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పాలనను కొనసాగిస్తున్నారు.

గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

సమయానికి నిధులు రాకపో

%15 వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్లు పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు. చాలా కాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు రావడం లేదు.కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళు అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటెనెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధం లేదన్నట్లు గా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక పని బారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పని చేసుకుంటామని కార్యదర్శులు అంటున్నారు.ఖ

రత్నగిరిపై పథకం స్కీంతో చేపట్టే నిర్మాణ పనులు పరిశీలన

అన్నవరం ం (విశ్వం వాయిస్ న్యూస్)
అన్నవరం సత్యదేవుని సన్నిధిలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్ పథకం కింద 20 కోట్లు వ్యయంతో చేపట్టబోయే నిర్మాణ పనులకు సంబంధించిన స్థలాలను పరిశీలనకు కేంద్ర పర్యాటక శాఖ సాంకేతిక అధికారులు పరిశీలించారు. రత్నగిరిపై మంగళవారం చీఫ్ ఇంజనీర్ మూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ సాంకేతిక అధికారులు కొండపైకి విచ్చేసి సత్యదేవుని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం ఇఓ కె రామచంద్ర మోహన్ సమక్షంలో సాంకేతిక అధికారులు ప్రసాద్ పథకం కింద నిర్మించే పెద్ద అన్నదానం భవనం, దర్శనం క్యూ కాంప్లెక్స్ , అధునాతన టాయిలెట్లు, రెండు బ్యాటరీ బస్సులు దానికి సంబంధించిన ఛార్జింగ్ పాయింట్లు ఎక్కడ నిర్మించాలో క్షేత్ర స్థాయిలో స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఓ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ పథకం కింద పెట్టే వివిధ అభివృద్ధి నిర్మాణాలకు అనువైన వివిధ స్థలాలను సాంకేతిక అధికారులు పరిశీలించడం జరిగిందని, త్వరలో కేంద్ర పర్యాటకశాఖ నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లు ప్రక్రియ చేపట్టి సాధ్యమైనంత రీతిలో అభివృద్ధి కట్టడాలు నిర్మించడం జరుగుతుందని ఇఓ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం

ఐటీసీ కర్మాగారం వ్యర్థ జలాలతో గోదావరిలో నీటి కాలుష్యం

రసాయన వ్యర్థ జలాల వల్ల వేల సంఖ్యలో చేపల మృత్యువాత
ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు

రంపచోడవరం,:విశ్వం వాయిస్ న్యూస్
తెలంగాణ రాష్ట్రం బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఐటీసీ కర్మాగారం నుండి అధిక గాఢత కలిగి విషపూరితమైన రసాయనాలతో కూడిన వ్యర్థ జలాలను పరిశ్రమకు దగ్గరగా ఉన్న గోదావరి నదిలో వదలటం వల్ల గోదావరి జలాలు కాలుష్యమై పూర్తిగా విషపూరితంగా మారాయి గత కొన్ని రోజుల నుండి పరిశ్రమ నుండి విడుదల అయ్యే వ్యర్థ జలాలు గోదావరిలో కలవడం వల్ల అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని గోదావరి నదితీర ప్రాంతంలో వేల సంఖ్యలో కుప్పలు తెప్పలుగా చేపలు,ఇతర జీవరాసులు చనిపోవడం జరిగింది.ఎన్నో ఏండ్ల నుండి చేపల వేటను జీవనాధారంగా మలుచుకుని కొన్ని వందల మత్స్యకారుల కుటుంబాలు ఈ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారు.ఐటీసీ కర్మాగారం నుండి రసాయన వ్యర్థ జలాలను గోదావరి నదిలోకి వదలడం వలన మత్స్యకారులు చేపల వేట లేక జీవనాధారం కోల్పోయి తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు.అంతేగాకపరిశ్రమ నుండి విడుదలయ్యే వ్యర్థ జలాల వల్ల గోదావరి జలాలు కాలుష్యమవ్వడమే కాకుండా భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉందని నదీ తీర ప్రాంత గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఎటపాక మండల మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పంతాడి అంజి ఆధ్వర్యంలో మత్స్యకార కుటుంబాల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తక్షణమే ఇరు రాష్ట్రాల అధికారులు స్పందించి చేపల వేట జీవనాధారంగా బ్రతికే మత్స్యకార కుటుంబాల్ని నీటి కాలుష్య నివారణ చర్యలు చేపట్టి ఆదుకోవాలని,చేపల వేట లేక నిరాశ్రయులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరడం జరిగింది.

పోస్టల్ బ్యాలెట్ , ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించారు

అమలాపురం (విశ్వం వాయిస్ న్యూస్)
సాధారణఎన్నికల ఫలితాలకు సమీపిస్తున్న సమయం ఎప్పుడెప్పుడా ఆని ఎదురుచూస్తున్న ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు తెరప డడానికి సమయం మరో ఐదు రోజులు ఉంది. ఈ ఐదు రోజుల్లో అందరి సందే హాలు, పార్టీల అంచనాలు, గెలుపు లెక్కలు తేలిపోనున్నాయి. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం ల ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా వ్యవహరిస్తూ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధం అవుతోంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి అనుస రించాల్సిన విధి విధానాలపై స్పష్టత శిక్షణ కార్యక్రమాలు ప్రాక్టికల్ గా ఓట్ల లెక్కింపులోని దశలను విశదీకరించడం జరుగుతోంది. పోస్టల్ బ్యాలెట్ ఈవీఎం లలో ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది, పోస్టల్ ఓటింగ్ హెూం ఓటింగ్, ఎలక్ట్రాని కల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ (సర్వీస్ ఓటర్లు) ఓట్ల లెక్కింపును నిష్పక్ష పాతంగా కచ్చితత్వ%శీ%, జవాబుదారి తనంతో పారదర్శకంగా నిర్వహిం చేందుకు అన్ని చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపులో ఖచ్చితత్వ%శీ% ప్రధానంగా ఉండాలని నిర్దేశిస్తూ. ప్రతి టేబులక్కు కౌంటింగ్ సూపర్వైజర్ కౌంటింగ్ సహా యకులు, సూక్ష్మ పరిశీలకులను నియమించారు. ఈ అధికారుల బృం దాలను కౌంటింగ్ టేబుళ్లకు అనుసంధా నించేందుకై జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రారంభా నికి ముందే ర్యాండమైజేషన్ నిర్వ హించి టేబుల్ లకు సిబ్బందిని కేటాయిస్తారు కౌంటింగ్ అధికారులు స్పష్టత అవగాహనతో ఓట్ల లెక్కిం పు విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు లెక్కింపు సమయం లో ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల పరిశీలకులు లెక్కింపు ప్రక్రియకు హాజరవుతారు. అమలా పురం పార్లమెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు, ఏడు అసెంబ్లీ నియోజ వర్గాలకు 91 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 239 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 2,03,207 మంది ఓటర్ ఉండగా వీరిలో 1,73,917 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో 268 పోలింగ్ కేంద్రాలకు సంబం ధించి మొత్తం 2,45,296 ఓటర్లు ఉండగా వీరిలో 2,05,163 మంది ఓ టర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అమలాపురం నియోజకవర్గం లో 235 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 2,13,508 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,75,845 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజోలు నియోజకవర్గం లో 205 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 1,97,920 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,56,400 మంది తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. పి గన్నవరం నియోజకవర్గంలో 212 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 1,98,602 ఓటర్లు ఉండగా వీరిలో 1,65,749 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో 262 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 2,52,383 మంది ఓటర్లు ఉండగా వీరిలో 2,14,975 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండపేట అసెంబ్లీ నియోజక వర్గంలో 223 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 2,20,494 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,91,959 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకు న్నారు.144 సెక్షన్ అమలు ఫలితాలు వెల్లడయ్యే వరకు ఎటువంటి అల్లర్లూ జరగ కుండా పటిష్ట చర్యలు తీసుకుంటు న్నారు. వాహనాల పార్కింగ్, ప్రవేశాల ద్వారాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంచు తున్నారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ అనంతర పరిస్థితుల దృష్ట్యా విజయో త్సవ ర్యాలీలు, బాణసంచా వినియోగం, విడిగా పెట్రోల్, మద్యం అమ్మకాలపైనా నిఘా పెట్టారు. గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితు లు తలెత్తకుండా పోలీసులు జల్లెడ పడుతున్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రం ఇంజనీరింగ్ కళాశాల పరిసరాలను "నో ఫ్లయింగ్ జోన్"గా ప్రకటించారు., డ్రోన్, బెలూన్లు మొదలైన వాటితో సహా ఎలాంటి విమానయాన పరికరాలనూ ఎగుర వేయడాన్ని నిషేధించారు. ఓట్ల లెక్కింపు స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతా కొనసాగుతోంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి లెక్కింపు సమ యంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాల నూ అనుమతించరు. మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ వాచ్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితులను అనుమతించరు.

పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఆర్వోలు ఏఆర్వోలు సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జె.నివాస్

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్
ఓటర్ల నిజమైన ఎంపిక సరైన ఓట్ల లెక్కింపులోనే వ్యక్తమవుతుందని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఆర్వోలు, ఏఆర్వోలు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్.. జాయింట్ కలెక్టర్, పిఠాపురం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియలో అనుసరించాల్సిన విధానం, ప్రాథమిక ఓట్ల లెక్కింపు, చెల్లుబాటు అయిన ఓట్ల లెక్కింపు, వివరాలు నమోదు వంటి అంశాలపై ఆర్వోలు, ఏఆర్వోలు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, నిస్పక్షపాతంగా చేపట్టాలన్నారు. ఓటర్ల నిజమైన ఎంపిక సరైన హెూటల్ లెక్కింపులోనే వ్యక్తమవుతుందనే విషయాన్ని గుర్తించి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సిబ్బంది పని చేయాలని ఆయన తెలిపారు. జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రతి దశలోనూ అధికారులు అప్రమత్తలతో వ్యవహరించి, ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని, పార్లమెంటుకు 14 టేబుల్స్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 25, మొత్తం 39 టేబుల్స్ పైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ప్రత్యేకంగా, అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఆయా నియోజకవర్గాల ఈవీఎంల కౌంటింగ్ సెంటర్ల వద్ద నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటు, చెల్లుబాటు కానివి నిర్ధారణ చేసే విషయంలో ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు చేసిన సూచనలపై అధికారులు ప్రత్యేకంగా అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులకు సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు, సూపర్వైజర్లు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నరు

సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్య పరచాలి ...

యూనియన్ బ్యాంకు ఎల్ డి ఎం ప్రసాద్..

ప్రత్తిపాడు విశ్వం వాయిస్ న్యూస్

గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా చైతన్య పరచాలని కాకినాడ జిల్లా యూనియన్ బ్యాంక్ ఎల్డీఎం ప్రసాద్ తెలిపారు. ప్రత్తిపాడు లో గల ఆర్థిక అక్షరాస్య కేంద్రంను జిల్లా యూనియన్ బ్యాంక్ ఎల్డీఎం ప్రసాద్ బుధవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎల్డీఎం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా బ్యాంకుల ద్వారా లభించే వివిధ రకాల సేవలను ప్రతి ఒకరికి తెలియజేసి వారిని చైతన్య పరచాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత సైబర్ నేరాలకు మోసపోకుండా బ్యాంకింగ్ రంగంపై అవగాహన కలిగి ఉండాలని , మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని అనగా ఓటిపి, పిన్ నెంబర్స్ ను మొదలైనవి ఇతరు ఏ వ్యక్తులతో తెలియపరచకుండా గోప్యత పాటించాలి అని, బ్యాంకులలో అందించే సేవింగ్ పథకాలను,రుణ పథకాలను, బీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఎఫ్ ఎల్ సి సి పి ఏ రెడ్డి, సి ఎఫ్ ఎల్ వై వెంకట్రావు,సి హెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గంగాధర్ మాస్టర్ 86వ జయంతిని పురస్కరించుకొని సంగీతావిభావారి.

కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్
ఆర్కెస్ట్రా పితామహుడు దివంగత పెద్దిరెడ్డి గంగాధరం మాస్టర్ 86వ జయంతి పురస్కరించుకుని గురువారం స్వరార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.స్థానిక సినిమా రోడ్డులోని సూర్యకళామందిరంలో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. దేశ విదేశాల్లో వేలాదిగా సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించిన ఘనత గంగాధర్ మాస్టర్ దే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా 1955లో ఆర్కెస్ట్రాను స్థాపించారు. అప్పటి తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం సమీపంలోని హసన్ బాద్ గ్రామంలో 1937లో గంగాధరం జన్మించారు.సంగీతంపై ఉన్న మక్కువతో చించినాడ సన్యాసిరావు వద్ద కర్ణాటక సంగీతం,ఆకుల నరసింహారావు వద్ద హిందుస్థాని సంగీతం, హార్మోని నేర్చుకున్నారు.ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఐదుగురి సభ్యులతో తొలి ఆర్కెస్ట్రాన్ని ప్రారంభించి ఏటా వందలకు పైగా వివిధ రాష్ట్రాలు,దేశ విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు.సినీ నేపథ్య గాయకులు బాలసుబ్రమణ్యం, ఏసుదాసు లతో సహా ప్రముఖ సినీ గాయనీ, గాయకులు వివిధ సందర్భాల్లో ఎన్నోసార్లు గంగాధర్ మాస్టర్ తో కలిసి వివిధ ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఎంతోమంది ఆర్కెస్ట్రా కళాకారులను తీర్చిదిద్దిన గంగాధర మాస్టర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఆయన శిష్యులు, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం జరగబోయే కార్యక్రమానికి చెన్నై నుంచి ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ రాము,హైదరాబాద్ నుంచి ప్లే బ్యాక్ సింగర్ , వివిధ పాటల పోటీల్లో పాల్గొని ప్రముఖుల మన్ననలు పొందిన కుమారి శ్రీలలిత, మరియు గంగాధరం మాస్టర్ శిష్యులు ఈ స్వరార్చన కార్యక్రమంలో పాల్గొని ఓలలాడించడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దిరెడ్డి గంగాధర మాస్టర్ కుమారుడు పెద్దిరెడ్డి సతీష్ కోరారు.

అగ్ని బాధిత కుటుంబాలకు జామాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా నగదు వితరణ.

చింతూరు డివిజన్ 29 విశ్వం వాయిస్ న్యూస్:
కూనవరం మండలం లోని గొమ్ముగూడెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదం లో రెండు ఇల్లు పూర్తిగా దగ్ధం అయినావి.వివరాల్లోకి వెళితే కంటెం బాబురావు కు చెందిన పూ రిల్లు మరియు కొక్కిరాల అనంత రావు వంట పాక కాలిపోయినవి.ఇంటి వద్ద ఎవ్వరూ ఆసమయంలో లేనందున పూచిక పుల్ల తో సహా కలిపోయి నిలువ నీడ లేకుండా రోడ్డు న పడ్డారు.విషయం తెలుసు కున్న ప్రముఖ ఆయుర్వేద వైద్య లు జమాల్ ఖాన్ వెంటనే గోమ్ముగూడెం గ్రమాము లో జరిగిన సంఘటన వద్దకు వెళ్లి అగ్ని బాధిత కుటుంబాలను పరామర్శించి నారు. అన%శీ%తరం జే.కే. సి.టి ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున పదివేలు నగదు అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధల్లో ఉన్న వారిని ఓదార్చడం చేతనైన సహాయం చేసి ఆదు కోవటం చేయాల్లన్నారు.ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని తాను త్వరలో అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు సూఫీ,శ్రీమ%శీ%తుల వెంకట రమణ, సర్పంచ్ సొందే రామయ్య,కొక్కిరాళ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

లా అండ్ ఆర్డర్‌కి విఘాతం కల్గిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు

ఆలమూరు ఎస్సై శ్రీనివాస్ నాయక్ హెచ్చరిక

కొత్తపేట ఆలమూరు మే 29. విశ్వం వాయిస్ న్యూస్.జూన్ నాలుగవ తారీఖున అల్లరి మూకలు శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే మేము లా అండ్ ఆర్డర్ ని కచ్చితంగా పాటిస్తాం ఆలమూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ నాయక్ ఇటీవల జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా 04/06/2024 వ తేదీన రానున్న ఎన్నికల రిజల్ట్ కు సంబంధించి అభ్యర్థుల తీర్పు వెల్లడి కానున్నది.ఆ సమయాల్లో గెలుపు ఓటములు అనేవి అల్లరి మూకలు అదునుగా తీసుకొని, వారి ఇష్టానుసారంగా స్వైర విహారం చేస్తూ మోటార్ సైకిల్ సైలెన్సర్లు తీసివేయడం గాని మద్యం సేవించి వీరవిహారం చేయడం గాని బాణాసంచా కాల్చడం గాని. సోషల్ మీడియా మాధ్యమాల్లో మా నాయకుడు గొప్ప అంటే మా నాయకుడు గొప్ప అని దుర్భాషలాడుతూ లా అండ్ ఆర్డర్ కి విగాతకం కల్పిస్తే అసలు ఎవరిని కూడా ఉపేక్షించేది ఉండబోదని ఆలమూరు ఎస్సై శ్రీనివాస్ నాయక్ ఘాటుగా స్పందించారు.కంప్లైంట్ వచ్చిన నెక్స్ట్ మినిట్ ఎఫ్ఐఆర్ కూడా ఫైల్ చేసేస్తామని ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ మీడియాకు తెలియజేశారు.కావున ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క అంశాలను తమ దృష్టిలో పెట్టుకుని పోలీసు వారికి సహకరించాలని అదేవిధంగా ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనలు నీ కూడా పూర్తిగా పాటించాలని ఎస్సై శ్రీనివాస్ నాయక్ తెలియజేశారు.

దేవుడి భూములకు రూ. 1,66,700 లకు వేలం ఖరారు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని శ్రీసీతారామస్వామి దేవస్థానానికి చెందిన 7 ప్రతులుగా ఉన్న 27.72 ఎకరాల విస్తీర్ణపు వ్యవసాయ సాగు భూములు, ఒక పెంకుటిల్లుకూ 2024 -2025 ఆర్థిక సంవత్సరం నుంచి 2026 - 2027 ఆర్థిక సంవత్సరం వరకూ మూడేళ్ల కాల పరిమితికి కౌలుకు బహిరంగ వేలం ఖరారు అయ్యింది. భూములు, ఇంటికీ కలిపి శంఖవరం ఆలయం ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం సమయంలో నిర్వహించిన వేలంలో రూ. 1,66,700 లకు వేలం ఖరారు అయ్యింది. ఐతే ఇందులో భూముల రూపేణా రూ. 1,62,600 ఆదాయం, స్థానిక అంబేద్కర్ నగర్ లోని డోర్ నెంబర్ 1.80 లోని పాడుబడ్డ రెండు గదులు, ఒక వసారాతో కనీసం మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేని పెంకుటింటికి రూ. 4,100 చొప్పున కౌలు చెల్లింపు ధర ఖరారు అయ్యింది. గత దఫా నిర్వహించిన వేలం రూ. 1,13,400లకు ఖరారు అయితే ఈ దఫా రూ. 1,66,700 లకు ఖరారు కావడంతో గత దఫా కంటే ఈ దఫా ఆదాయంలో రూ. 53,000 మేరకు పెరుగుదల కనిపించింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.శంఖవరంలో సర్వే నెంబర్ 14.16 లో 10.50 ఎకరాలు, సర్వే నెంబర్ 8 లో వరుసగా 4.22 ఎకరాలు, 2.50 ఎకరాలు, 50 సెంట్లు, సర్వే నెంబర్ 14లో 2.50 ఎకరాలు, సర్వే నెంబర్ 6 లో వరుసగా 4 ఎకరాలు, 2 ఎకరాలు, 1.80 ఎకరాలు, 1.50 ఎకరాలు చొప్పున భూములకూ, ఇంటికీ కలపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాలు, నిరమ నిబంధనలు మేరకు కేవలం హిందూ మత సంప్రదాయ అవలంబులు మాత్రమే పాల్గొనేందుకు అవకాశాన్ని కల్పిస్తూ దేవాదాయ ధర్మాదాయశాఖ వేలం పాటల పర్యవేక్షకులు తలాటం వీర వెంకట సూర్యనారాయణ ప్రత్యక్ష పర్యవేక్షణలో సిరిపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారిణి ముట్టూరి సూర్యరమణి ఈ బహిరంగ కౌలు వేలాన్ని సక్రమంగా నిర్వహించారు.ఈ బహిరంగ వేలం ప్రజా ప్రచారం ఓ దినపత్రికలో వాణిజ్య ప్రకటన ప్రచురించడంతోపాటు నాలుగు రోజుల క్రితం గ్రామ నడిబొడ్డు ప్రాంతంలో మైక్ ప్రచారం, రెండు రోజుల క్రితం కరపత్రాలను పంచారు. మొత్తం మీద వేలం ప్రచారం మునుపటి పాటదారులకు మాత్రమే చేరింది. ఈ పైరచారం వీలైనంత ఎక్కువ మందికి తెలియకపోడంతో సుమారు 35 మంది పాటదారులు మాత్రమే హాజరు అయ్యారు. వేలం పాటలో పొందిన భూముల్లో చెరకు, అరటి, సపుపు, వేరుశనగ, పొగాకు, మిర్చి వంటి వాణిజ్య పంటలను సాగుచేయరాదని, ఒకవేళ సాగు చేస్తే అపరాధ రుసుము అదనంగా చెల్లించాలనీ బహిరంగ షరతులు విధించారు. పాటకు ముందుగా నిర్దేశించిన ప్రథమ దరావత్తు సొమ్ములను చెల్లించి పాటలో పాల్గొన్న హెచ్చు పాటదారులకు సాగు కౌలు వేలం ఖరారు చేసారు. పాట కొట్టివేసిన వెంటనే హెచ్చు పాటదారుడు చెల్లించిన ప్రథమ ధరావత్తు కాక ఒక సంవత్సరం మక్తా సొమ్ము మొత్తమును వెంటనే చెల్లించాలని, ఆ విధంగా ఇంకా ఎవరూ చెల్లించనందున అధికారికంగా ఇంకా పాటలు పూర్తిగా ఖరారు అయ్యినట్టు కాదని సిరిపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారిణి ముట్టూరి సూర్యరమణి "విశ్వం వాయిస్" తెలుగు జాతీయ దినపత్రిక విలేకరి జక్కల నాగ సత్యనారాయణకు ఒక ప్రశ్నకు బదులుగా వివరించారు.

శ్రీనివాస్ జన్మదినం... ఓ సామాజిక ప్రయోజనం...!

75 మంది రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ

ప్రజా స్థలాల్లో 46 కొబ్బరి మొక్కల్ని నాటారు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ
జన్మదినం అంటే కేక్ కటింగులు, మద్యపు విందులు, చిందులు, వినోదాలు, భారీ హంగూ ఆర్భాటాలు, ఆడంబరాలు, దంబాసారాలు, విపరీతమైన ఖర్చులు .... అంతేనా వేడకల ఆహూతులపై పైత్యపు వెటకరింపుల కటింగులు... ఏ సామాజిక ప్రయోజనం లేని వృధా ప్రయాస. అదే జన్మదినం సామాజిక ప్రయోజనం కోసం, వర్తమాన తరానికి చేయూతగా, దూరదృష్టితో భవిష్యత్తు తరాల బంగరు భవితకు బాటలు వేస్తూ సాగితే ఎంతటి సామాజిక మేలు... ఎంతటి సామాజిక స్పృహ... ఎంతటి ఆదర్శం. అచ్చంగా ఇదే వరవడి ఒకని జన్మదినం విషయంలో 15 ఏళ్ళుగా జరుగుతోందంటే తప్పకుండా చెప్పుకోతగ్గ మెచ్చుకోలు విషయమే. అదేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. శంఖవరం మండలం సీతయ్యమ్మపేట రిఫరల్ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న 75 మంది రోగులకు రొట్టెలు, పండ్లను బుధవారం పంపిణీ చేసారు. అలాగే గొల్లప్రోలు మండలం దుర్గాడ శివారు వెంకయ్య చెరువు గట్టుపైన 46 కొబ్బరి మొక్కలను నాటారు. ఆ కొబ్బరి మొక్కల నిరంతర పర్యవేక్షణ, పోషణ, సంరక్షణకు తగు కార్యాచరణను కూడా చేపట్టారు. ఇదంతా జనసేన పార్టీ కాకినాడ జిల్లా కార్యదర్శి, పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు 46 వ జన్మదినోత్సవం సందర్భంగా చేసిన ఓ స్వచ్ఛంద సేవా కార్యక్రమం. ఇదేదో ఒకనాటి, ఒక ఏటి కార్యక్రమమా అంటే కానే కాదు. ఇది గత సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం మొక్కలను నాటుతూ, సంరక్షిస్తూ వస్తున్నారు. ఈ వరవడిలో రైతుబిడ్డ శ్రీనివాస్ 46 వసంతంలోకి వచ్చేసరికి ఇప్పటి వరకు సుమారు 10,000 మొక్కలను తన స్వంత ఖర్చులతో ప్రణాళికయుతంగా నాటారు. సంరక్షిస్తూ వస్తున్నారు. వందలాది మంది ఆస్పత్రి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ఇవి తన రోజువారీ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు అదనం.ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ... ప్రపంచంలో పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కూడా తమ, తమ జన్మదినోత్సవాల రోజు ఒక్కొక్కరూ తక్కువలో తక్కువ కనీసం 5 మొక్కలునైనా నాటి వృక్షాలుగా పెంచటానికి బాధ్యత తీసుకోవాలని శ్రీనివాస్ తన ప్రజలను కోరారు. నేను గత 15 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం మొక్కలను నాటుతూ ఇప్పటికి రమారమి 10,000 మొక్కలను నాటి తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తూ వస్తూన్నాను అన్నారు. నా స్వంత ఖర్చులతో ప్రణాళికయుతంగా వాటిని వృక్షాలుగా పెంచామన్నారు. అందులో భాగంగానే దుర్గాడ గ్రామంలో పలుచోట్ల, జాతీయ రహదారి నుంచి దుర్గాడ గ్రామానికి వచ్చే రోడ్డుకు ఇరువైపులా, హై స్కూలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఖాళీ స్థలాల్లో సాయిప్రియ సేవాసమితి ద్వారా నేను నాటిన మొక్కలే ఈరోజు మహావృక్షాలు అయ్యాయని, ప్రభుత్వ స్థలాల్లో ఫలసాయాన్నిచ్చే మొక్కలను నాటాలని ఆశిస్తూన్నా అన్నారు. దీని వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, దాంతోబాటే స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలకు కూడా ఎంతో కొంత ఆదాయం సమకూరుతుందని, తద్వారా పంచాయితీలు ఆర్థికంగా బలపడుతాయని, ఇది ఆదర్శంగా ఈ దిశగా యువత కృషి చేయాలని జ్యోతుల శ్రీనివాసు పిలుపు నిచ్చారు. మొక్కలను నాటడంలో స్వచ్ఛంద శ్రమదానం చేసిన ప్రతీ యువతీ, యువకుడు అందరికీ లడ్డూ, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిఫరల్ ఆస్పత్రి సిబ్బంది డా. పజ్రాణి, డా. యస్.యస్. రాజీవ్ కుమార్, ఆర్ కేశవరావు, ఎన్.ప్రసాద్, ఆర్. ప్రవీణ్ దాస్, కె.తాతారావు, శంఖవరం మండల జనసేన నాయకులు మేకల కృష్ణ, కీర్తి కుమార్, కొమ్మూరి కృష్ణ, రావుల తాతారావు, జీలకర్ర కృష్ణ, కందా శ్రీనివాస్, దంగేటి నాగేశ్వరరావు, మేడిబోయిన సత్యనారాయణ, మొగిలి శ్రీను, ఇంటి వీరబాబు, మొగిలి నాగు, జ్యోతుల సీతారాంబాబు, సకినాల రాంబాబు, కొప్పుల చక్రధర్, యండపల్లి నరేష్, సాధనాల చంటి రాము, జ్యోతుల గోపి, పంకా సత్తిబాబు, కొటంశెట్టి సతీష్, మేడిబోయిన శ్రీను, నాగళ్ళ శ్రీను, అయినవిల్లి శ్రీను, పనస కొండబాబు, ఆకుల వెంకట స్వామి, అయినవిల్లి బావనర్సి, నామగిరి అప్పన్న, బండి శివ, పొలం త్రిమూర్తులు, మేడిబోయిన హరి, జీలకర్ర భాను, కీర్తి చిన్న, నేమాల కన్నయ్య, మంతెన గణేష్, చేసెట్టి భద్రం, అయినవిల్లి సురేష్, విప్పర్తి సమర్పణరావు, అయినవిల్లి ఎర్రబుజ్జి, అయినవిల్లి వీరబాబు, సామన లక్ష్మి, వానపల్లి వీరమ్మ, గిడుతూరి లక్ష్మి, గుల్లా నాగమణి, శివకోటి లోవమ్మ, విప్పర్తి శ్రీను, పెదపాటి అప్పలస్వామి, మారంపూడి నాని, పెదపాటి కామరాజు, విప్పర్తి కృపారావు, బోడపాటి అప్పారావు, మసిరపు రాజు, విప్పర్తి అప్పారావు, మసిరపు దొరబాబు, విప్పర్తి వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెదురుపాకలో సూర్యదేవుని గ్రామోత్సవం

గోకవరం విశ్వంవాయిస్ న్యూస్
గోకవరం మండలం వెదురుపాక గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో ఉషా పద్మినీ ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను స్వహస్తాలతో మోసుకుంటూ అడుగడుగునా స్వామివారికి పసుపు నీళ్లను సమర్పించుకుంటూ గ్రామోత్సవాన్ని విజయవంతంచేశారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ప్రధాన కార్యదర్శి దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ హిందూధర్మ పరిరక్షణలో భాగంగా హిందువులను సూర్యోపాసన వైపు నడిపిస్తున్నామని దానిలో భాగంగానే ప్రతి గ్రామాన సూర్యదేవుని గ్రామోత్సవాన్నినిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కొరిపిల్లి అప్పలస్వామి,మేడపురెడ్డి అక్కినాయుడు,బత్తుల రాంప్రసాద్,పాపారావు, బొడ్డువెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు,వెలుగింటినాగేశ్వరరావు,కొరిపిల్లి శ్రీశైలం, జాగరపు రాఘవ,గొర్రెల దేవుడమ్మ, భూరెడ్డి శేషారత్నం,కర్రీ సీమకొండ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు మండల స్థాయి శిక్షణా తరగతులు

కొత్తపేట ఆత్రేయపురం మే 29. విశ్వం వాయిస్ న్యూస్.
ఆత్రేయపురం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు మండల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారులు పి.వి.ప్రసాదరావు,పాచ్చా సాహెబ్ అన్నారు.మధ్యాహ్న భోజనం నిర్వహించే నిర్వాహకులు వ్యక్తిగత పరిశుభ్రత,మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వంటలలో తగిన మోతాదులో పోషక విలువలు కలిగిన పదార్థాలు వినియోగించి, విద్యార్థులకు సంతులిత ఆహారాన్ని తయారుచేయాలని కోరారు.మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోజు వారీ మెనూ ఏ విధంగా తయారుచేయాలో వివరించారు.పాఠశాలల్లో వంటలు చేస్తున్నప్పుడు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యల గురించి అగ్నిమాపక సిబ్బంది వారిచేత డెమో చేయించారు.మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంటల పోటీలు నిర్వహించడం వల్ల వారిలో ఉత్సాహపూరిత వాతావరణం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఉపాధ్యాయులు ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, బి.ఎన్ వాసుకి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఐ.ఎస్. రాంబాబు, ఆత్మారావు, బాబీ, వివిధ పాఠశాలల నుండి హాజరైన మధ్యాహ్న భోజన నిర్వాహక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశాం: ఆర్వో ఇట్ల కిషోర్

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:
ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ జూన్ 4న ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేశామని కాకినాడ రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఇట్ల కిషోర్ వివరించారు. బుధవారం స్థానిక సర్పవరం కార్యాలయంలో జూన్ 4వ తేదీ నిర్వహించే కౌంటింగ్ కు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో కిషోర్ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు అనుమతి ఉండదన్నారు. నియోజకవర్గంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నదని, కౌంటింగ్ ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఎవరైనా కౌంటింగ్ ప్రక్రియపై ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే గ్రామస్థాయిలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బందితో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ రోజు ఏజెంట్లు ఉదయం ఐదు గంటలకు హాజరు కావలసి ఉన్నదని, కౌంటింగ్ ఏజెంట్లకు గుర్తింపు పత్రాలు మంజూరు చేయబడతాయని ఆర్వో కిషోర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి బి. విజయ ప్రసాద్. భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అక్షయ ఆర్థిక సహాయం

విశ్వం వాయిస్ రావులపాలెం పశ్చిమగోదావరి జిల్లా పెరవలి మండలం పిట్ల వేమవరం గ్రామానికి చెందిన గుత్తాల నాగమణి హెర్నియా సమస్యతో బాధపడుతున్నారు ఈమెకు వైద్యం చేయించుకునే స్తోమత లేక అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి..10000.. రూపాయలు.. సంస్థ సభ్యులు దండుప్రోలు ఆదినారాయణ గారు..500.. రూపాయలుమొత్తం 10500.. రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతులు మీదుగా పిట్ల వేమవరం గ్రామం వెళ్లి సంస్థ సభ్యులు చేతులు మీదగాఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది

50 ఏళ్లుగా నివాస పట్టాలు ఇవ్వండి ప్రభో..

శ్రీశైలం విశ్వంవాయిస్ న్యూస్ ఆదిమ చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 50 సంవత్సరాలుగా ఈ చెంచుగూడెంలో 32 కుటుంబాల వారు పూరి గుడిసెల్లో నివసిస్తున్నారని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వాలు ఎన్ని మారినా మమ్ముల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు మా గుడిసెలకు పట్టాలు ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు

స్ట్రాంగ్ రూము, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన పిఠాపురం ఆర్వో..

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్
పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి.. బుధవారం కాకినాడ జేఎన్టీయూ డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని ఈవీఎంలు ఇతర ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును సందర్శించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూముకు వెళ్లి అక్కడి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ప్రతిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు

జీర్ణ ఆరోగ్యమే శరీర ఆరోగ్యానికి మూలం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
మంచి జీర్ణక్రియ ఆరోగ్యం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహకరిస్తుందని పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు తోరాటి ప్రభాకరరావు, వీబీటీ రాజు అన్నారు.బుధవారం కమ్యూనిటీ పారామెడిక్%ఉ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) ఆధ్వర్యంలో ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు రాజమండ్రి శాఖ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలకమైన పీఎంపీలు ఎప్పటికప్పుడు వైద్య విజ్ఞానం తెలుకోవడం వలన మేలైన వైద్య సేవలందించ వచ్చని అన్నారు.ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో విరివిగా పాల్గొని సేవలందించాలని సూచించారు. ప్రతి పీఎంపీ తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ పొంది ఉండాలని,జూన్ నెలలో అసోసియేషన్ ద్వారా అందించే ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,జిల్లా కోశాధికారి పీ చిన్ని,మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు,కేఎస్ఎస్ఎన్ రెడ్డి,ఏ సురేష్ బాబు,సుంకర శ్రీనివాస్ లతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సీఐ సోమయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్

గిద్దలూరు, విశ్వం వాయిస్ న్యూస్
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని రాజా నగర్, మరియు పట్టణంలో గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సరైన ధ్రువపత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య వెల్లడించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నమని సీఐ సోమయ్య అన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లుండి రూ.99కే సినిమా చూడొచ్చు

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్
సినిమా లవర్స్ డే సందర్భంగా ఈ నెల 31న దేశవ్యాప్తంగా 4వేలకు పైగా మల్టీప్లెక్స్ స్క్రీన్లలో రూ.99కే మూవీని వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు%హీా×% వెల్లడించింది. %ూ=-×చీఉశ%, సినీపొలిస్,సిటీ ప్రైడ్, ఏషియన్, మిరాజ్, మూవీ టైమ్, %వీ2ఖ%, డిలైట్ తదితర మల్టీప్లెక్స్ సినిమాలను ఎంజాయ్ చేయొచ్చని తెలిపింది. రెండు నెలలుగా ఎన్నికలుజరుగుతుండటంతో కొత్త రిలీజ్ లు లేక థియేటర్లు ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలిసిందే.

పోలీస్ శాఖ లో పనిచేసే అధికారులు ,సిబ్బందిపై వచ్చే ఫిర్యాదుల పై విచారణ

గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్
జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ విచారణ చేపడుతుందిపోలీస్ శాఖలోని కానిస్టేబుల్ స్థాయి నుండి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి వరకు వచ్చే ఫిర్యాదులపై విచారణ చేపడుతుందని జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికారి సంస్థ గుంటూరు, చైర్మన్ రిటైర్డ్ జడ్జి నిరంజన్ తెలిపారుఆంధ్రప్రదేశ్ స్టేట్ డిస్టిక్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీస్ (పరిపాలన %ఉ% విధానం) అథారిటీల ఏర్పాటు పనిచేయడం గురించి గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల అధికార పరిధిగా కాజా గ్రామం లోని లాస్య రెసిడెన్సి 2 లో 106 అండ్ 107 ప్లాట్ నెంబర్లలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అథారిటీ చైర్మన్ నిరంజన్ తెలిపారు చైర్మన్ తో సహా ముగ్గురు సభ్యులు ఉంటారని అన్నారు.పోలీస్ శాఖలో కానిస్టేబుల్ నుండి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి పై పై వచ్చే ఫిర్యాదులను జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ విచారణ చేపడుతుందని ఆ సంస్థ చైర్మన్, రిటైర్డ్ జడ్జి నిరంజన్ తెలిపారు. మంగళవారం కాజా లోని లాస్య రెసిడెన్సి ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిరంజన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిస్టిక్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీస్ (పరిపాలన %ఉ% విధానం) అథారిటీల ఏర్పాటు పనిచేయడం జరిగింది. ఇందులో భాగంగా గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు, పల్నాడు ,బాపట్ల ,ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల, అధికార పరిధిగా కాజా గ్రామం లోని లాస్య రెసిడెన్సి 2 లో 106 అండ్ 107 ప్లాట్ నెంబర్లలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అథారిటీ చైర్మన్ నిరంజన్ తెలిపారు చైర్మన్ తో సహా ముగ్గురు సభ్యులు ఉంటారని అన్నారు.ముఖ్యంగా పోలీస్ కస్టడీలో జరిగే మరణాలు, అత్యాచారాలు అదేవిధంగా పోలీస్ కస్టడీలో తీవ్రమైన గాయాలు, పోలీసులచే బలవంతపు వసూళ్లు, పోలీసులచే ఇండ్లు భూ ఆక్రమణలు, పోలీస్ అధికారులు వారి అధికారాన్ని దుర్వినియోగం పరచటం లాంటి పై ప్రాధికార సంస్థ విచారణ చేపడుతుందన్నారు. ఇది ఇలా ఉండగా అస్పష్టమైన ఆకాశరామన్న ఫిర్యాదులు మారుపేరుతో కూడిన వీలులేని చేతి వ్రాత అస్పష్టమైన ఫిర్యాదులు, సంఘటన జరిగి ఒక సంవత్సరం కాలం ముగిసిన తర్వాత నియమాలు కార్మికుల లేదా పారిశ్రామిక వివాదాలు పై ఫిర్యాదులు స్వీకరించడం జరగదని నిరంజన్ తెలిపారు.జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ అధికార పరిధి (గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు) ఈ సమావేశంలో జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ సభ్యులు అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) కే రఘు, సి ఆర్ డి ఏ డిప్యూటీ డైరెక్టర్ (రిటైర్డ్) చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా పాలిసెట్ అడ్మిషన్ల షేడ్యూల్ లో మార్పులు

సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి
జూన్ 7 నుండి 10 వరకు ఐచ్ఛికాల నమోదుకు అవకాశం
జూన్ 13వ తేదీన సీట్ల కేటాయింపు, 14 నుండి తరగతులు ప్రారంభం

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్
సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్, జూన్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు 144 సెక్షన్ విధింపు కారణంగా విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, సాంకేతిక విద్య, శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇందుకు సంబంధించిన సవరణ నోటిఫికేషన్ ను బుధవారం విడుదల చేసారు. అమరావతి లోని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కార్యాలయంలో పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో విభిన్న అంశాలను చర్చించి, విద్యార్థులు, వారి తల్లి దండ్రుల నుండి వచ్చిన వినతుల మేరకు అవసరమైన తుది షేడ్యూలును ఖరారు చేసినట్లు నాగరాణి వివరించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధించిన ఫీజు చెల్లింపు , ధృవపత్రాల వెరిఫికేషన్ తదితరు ఆన్ లైన్ ప్రక్రియ తేదీలలో ఎటువంటి మార్పు లేదని, జూన్ 2వ తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. 3వ తేదీన ఉన్న ధృవపత్రాల వెరిఫికేషన్ 6వ తేదీన నిర్వహిస్తామని, ప్రత్యేక క్యాటగిరి అభ్యర్థులకు సైతం ఇదే వర్తిస్తుందని పేర్కొన్నారు. జూన్ 7 నుండి 10 వరకు ఐచ్ఛికాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 11వ తేదీన ఐచ్ఛికాల మార్పుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 13వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని కమీషనర్ వివరించారు. జూన్ 14 నుండి 19వ తేదీ వరకు 6 రోజుల లోపు ప్రవేశాలు ఖరారు అయిన విద్యార్థులు అయా పాలిటెక్నిక్ లలో వ్యక్తిగతంగా, ఆన్ లైన్ విధానంలోనూ రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. జూన్ 14వ తేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతాయని నాగరాణి పేర్కొన్నారు. ర్యాంకు కార్డులను వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సిలింగ్ కు సిద్ధంగా ఉండాలన్నారు. మొత్తం 1,42,035 మంది విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షకు హాజరుకాగా, 87.61 శాతం మేర 1,24,430 మంది అర్హత పొందారు. బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా, 89.81 శాతం మంది, బాలురలో 85,561 మంది హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ సంయిక్త సంచాలకులు వెలగా పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీఫ్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉపసంచాలకులు విజయ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు

పల్నాడు విశ్వం వాయిస్ న్యూస్
ఎన్నికల పోలింగ్ రోజున మొదలైన ఘర్షణలు పల్నాడు జిల్లాను ఇంకా అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా జిల్లాలో మరోసారి నాటు బాంబులు కలకలం రేపాయి. అలర్ట్ అయిన పోలీసులు.. వాటిని స్వాధీనం చేసుకుని.. నాటు బాంబులను దాచిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలోకి వెళ్తే ....పల్నాడు జిల్లా బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు కలకలం రేపాయి. ఏకంగా ఓ ప్రభుత్వ వాలంటీర్ ఇంట్లోనే ఈ బాంబులు కనిపించాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని.. పోలీసుల అలర్ట్ అయ్యారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నారు పోలీసులు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో అణువణువూ గాలిస్తున్నారు.ఈ క్రమంలోనే బుధవారం నాడు బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఓ వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు కనిపించాయి. వెంటనే వాటిని సీజ్ చేశారు పోలీసులు. వాలంటీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాలంటీర్ తండ్రి వైసీపీకి చెందిన నాయకుడు కావడం మరో విశేషం. దీంతో వాలంటీర్‌ను, అతని తండ్రిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.కొద్ది రోజులకు ముందు కూడా పలువురు వైసీపీ నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులు దొరికాయి. జిల్లాలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు లభించాయి. ఎన్నికల వేళ జరిగిన గొడవల నేపథ్యంలో పోలీసులు పిన్నెల్లిలో తనిఖీలు చేపట్టగా.. ఈ బాంబులు లభించాయి. ఇప్పుడు నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు దొరకడం కలకలం రేపుతోంది. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టిస్తారోనని ప్రజల్లోనూ భయాందోళనలు నెలకొన్నాయి.

పిఠాపురంలో నాకాబంది వాహన తనిఖీలు

స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ.

పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్
బుధవారం సాయంత్రం కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఉత్తర్వుల ప్రకారం, ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 వరకు పిఠాపురం పట్టణం నందు మొత్తం 18 జంక్షన్లలో కాకినాడ జిల్లాకు చెందిన 130 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో నకాబందీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిఠాపురం పట్టణం, చిత్రాడ గ్రామములోని తనిఖీలను స్వయంగా క్షేత్ర స్థాయిలో కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పర్యవేక్షించారు.ఈ నాకాబంది కార్యక్రమం నందు 18 జంక్షన్లలో వాహన తనిఖీలు చేసి సరైన రికార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేని 175 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.మోటార్ సైకిళ్ళకు సంబంధించి సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేటు సరిగా లేకపోవడం, ఇన్సూరెన్స్ లేకపోవడం మరియు వాహనం నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వంటి వివిధ రకాల నేరములు కలవు.ఈ కార్యక్రమంలో రికార్డులు సరిగా లేక స్వాధీనం చేసుకున్న 175 మోటార్ సైకిళ్లను సంబంధిత పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్ళు యజమానులు సరిఅయిన పత్రాలు చూపి తమ మోటార్ సైకిళ్ళు తీసుకువెళ్ళవచ్చని కాకినాడ సబ్ డివిజనల్ అధికారి డాక్టర్ కె.హనుమంతరావు తెలిపినారు.సరైన పత్రాలు లేని వారికి డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి పోలీసు వారువివిధ సెక్షన్ల కింద జరిమానా విధించి పంపించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో కాకినాడ సబ్ డివిజనల్ అధికారి డాక్టర్ కె.హనుమంతరావు, కాకినాడ 1 వ, 3 వ పట్టణ, పోర్ట్, సర్పవరం మరియు పిఠాపురం ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘర్షణ వాతావరణం సృష్టిస్తే కఠినమైన చర్యలు తప్పవు

పలువురికి కౌన్సిలింగ్
నోడల్ ఆఫీసర్ డిఎస్పి రమాకాంత్

సిద్ధవటం న్యూస్, 29విశ్వం వాయిస్ న్యూస్
జూన్,4 తేదీన సార్వత్రిక ఎలక్షన్ కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి ఘర్షణలు గానీ, టపాసులు కాల్చడం, కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు సిద్ధవటం మండలం దేగన వారి పల్లెలో బుధవారం కడప ఎస్పీ, సిద్ధార్థ కౌశల్ ఆదేశాలతో, సిద్ధవటం ఒంటిమిట్ట ఎన్నికల నోడల్ ఆఫీసర్ (దిశ యాప్) డీఎస్పీ రమాకాంత్ పలువురికి కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరికలు జారీ చేశారు ప్రశాంతత వాతావరణంలో గ్రామాలు ఉండేటట్టు అందరు సహకరించాలని ఎన్నికల ఫలితాలు రోజునగ్రామంలో టపాసులు, కక్ష పూర్వత రాజకీయ గొడవలు, పాల్పడితే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపైన కఠినమైన చర్య తప్పదని ఆయన అన్నారు గ్రామాల్లో ఏమైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

పోలీసులపై దాడి ఘటనలలో 60 మందిపై కేసు నమోదు : డిఎస్పి మూర్తి.

తాడేపల్లిగూడెం విశ్వం వాయిస్ న్యూస్
తాడేపల్లిగూడెం పెంటపాడు మండలం రావిపాడులో సుబేదార్ మేజర్ పలివెల నాగేశ్వరరావు కు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణం విషయంలో తలెత్తిన గొడవలో పోలీసులపేరు రాళ్ల దాడి చేసిన ఘటనలో తాడేపల్లిగూడెం డిఎస్పి మూర్తి వెల్లడించారు.

మానసిక దివ్యాంగురాలిపై అత్యాచారం చేసిన వృద్ధుడు..

అంబాజీపేట,విశ్వంవాయిస్ న్యూస్
మానసిక దివ్యాంగురాలిపై 55 ఏళ్ల వృద్ధుడు అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి బాధితురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిరతపూడి శివారు కట్టావారిపాలెంకు చెందిన 25 ఏళ్ల మానసిక దివ్యాంగురాలు ఈ నెల 26 రాత్రి అమ్మవారి జాతర సందర్భంగా ఆ ఇంటికి చుట్టుపక్కల ఇళ్లకు భోజనం తెచ్చుకునేందుకు వెళ్ళింది. తన ఇంటికి తిరిగి వచ్చే సమయంలో కటిక చీకటితో నిర్మానుషంగా ఉండడంతో ఇదే అదునుగా భావించిన అదే పాలానికి చెందిన 55 ఏళ్ల వృద్ధుడు కట్టా పాటియ్య మానసిక దివ్యాంగురాలును పక్కనే ఉన్న తోటలోకి తీసుకుని పోయి సభ్యసమాజం తలదించుకునేలా అత్యాచారానికి పాల్పడ్డాన్నారు. ఈ సంఘటనలో దివ్యాంగురాలు బిగ్గరగా కేకలు వేయడంతో అదే సమయంలో బహిర్భూమికి వెళుతున్న మహిళ గుర్తించి మానసిక దివ్యాంగురాలి కుటుంబ సభ్యులకు తెలిపిందన్నారు.ఈ విషయంపై దివ్యాంగురాలు తల్లి అంబాజీపేట పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. దీనిపై పి.గన్నవరం సిఐ డి.ప్రశాంత్ కుమార్, అంబాజీపేట ఎస్సై కె. చిరంజీవిలు వివరాలు సేకరిస్తున్నారు.

పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు జనసేన బీసి నేతలు

కాకినాడ రూరల్,మే 29(ప్రభాతవార్త):
జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని జనసేన పార్టీ బీసీ నేతలు ఖబర్దార్ అని హెచ్చరించారు. మంగళవారం కాకినాడ రూరల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో జనసేన పార్టీ బీసీ నేతలు పాలిక రమణ,పితాని తేజ మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గం వైసిపి నాయకుడు పితాని బాలకృష్ణ ఒక డిబేట్ లో పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకొని సీట్లు ఇచ్చారని చేసిన ఆరోపణ తక్షణం వెనక్కి తీసుకోవాలని, మా నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి నిన్ను నెట్టేస్తే మా నాయకుడు పవన్ కళ్యాణ్ చేరదీసిన సంగతి మర్చిపోయావా అంటూ గుర్తు చేశారు. నిలకడ లేని రాజకీయం చేసి జాతి మొత్తాన్ని అవమానపరచడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బిసి నేతలు పాల్గొన్నారు.

హెల్త్ వాయిస్

కిడ్నీలు లైఫ్‌లాంగ్ ఆరోగ్యంగా ఉండాలా.. ఈ ఆహారాలు తప్పనిసరి!

శరీరంలో అన్ని అవయవాలు సక్రమంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాము. లేదంటే ఏదో ఒక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటాం. ప్రస్తుత కాలంలో ఎవరిని కదిపినా..బీపీ, షుగర్, గుండె జబ్బులు, కిడ్నీలు, కాలేయ సంబంధిత సమస్యల గురించి సతమతమవుతూ ఉంటున్నారు. శరీరంలోని ముఖ్యమైన భాగాల్లో కిడ్నీలు కూడా ఒకటి. మూత్ర పిండాలు ఆరోగ్యంగా పని చేస్తేనే.. శరీరంలో ాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. కానీ ఇప్పుడు కిడ్నీలు 90 శాతం పాడైపోయిన తర్వాతే లక్షణాలు బయట పడుతున్నాయి. దీంతో ప్రాణాల మీదకు వస్తుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా ముందు నుంచే జాగ్రత్త పడాలి. కిడ్నీలు పాడైపోతే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. చేతులు, పాదాల్లో నీరు చేరుతుంది. కళ్లు ఉబ్బడం, మూత్ర విసర్జన కష్టంగా ఉంటుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే.. కొన్ని రకాల ఫుడ్స్ ఎంతో చక్కగా హెల్ప్ చేస్తాయి. అవేంటో ఇప్పుడు ంది.పండ్లు:పండ్లు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పండ్లలో సహజంగా సోడియం, పొటాషియం అనేవి తక్కువగా ఉంటాయి. ఎందుకంటే వీటిల్లో ఫైబర్ మెండుగా ఉంటుంది. మూత్ర పిండాలు ఆరోగ్యంగా ఉండాలంటే.. యాపిల్, బెర్రీలు, ద్రాక్ష, పియర్స్, పుచ్చకాయ వంటివి ంటేమంచిది.పెరుగు, పాలు:పెరుగు, చీజ్, కొవ్వు న పాలు తినడం వల్ల మూత్ర పిండాలు రోగ్యంగా ఉంటాయి. వీటిల్లో క్యాల్షియం, విటమిన్ డి అనేవి అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చక్కగా హెల్ప్ చేస్తాయి.బ్రౌన్ రైస్, ఓట్స్:బ్రౌన్ స్,ఓట్స్, క్వినోవా తినడం వల్ల కూడా కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇవి శరీరంలోని బ్యాడ్ కొలెస్ట్రాల్ లెవల్స్‌లను తగ్గించడానికి సహాయ పడుతుంది. తృణ ధాన్యాలు తినడం వల్ల కిడ్నీలు, శరీరం రెండూ హెల్దీగా ఉంటాయి.పలు, బీన్స్:చేపలు, చికెన్, బీన్స్ వంటి వాటిల్లో లీన్ ప్రోటీన్ అనేది పుష్కలంగా లభిస్తుంది. వీటిని తినడం వల్ల బరువు అనేది పెరగరు. కిడ్నీల ఆరోగ్యానికికూడా చాలా మంచిది.బ్రోకలీ, క్యాబేజీ:కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేలా చేయడంలో బ్రోకలీ, క్యాబేజీ, కాలీ ఫ్లవర్, ఆకుకూరలు కూడా చక్కగా పని చేస్తాయి. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ వంటివి ఉంటాయి.వర్కౌట్ టైమ్ లో తిమ్మిరిని తగ్గిస్తాయి. అలాగే వర్కౌట్ టైమ్ లో చెమట ద్వారా కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి నింపడంలో సాయపడుతుంది. బీట్రూట్ జ్యూస్.. దీనిని తయారు చేసేందుకు మిక్సీజార్ లో తరిగిన 1 బీట్ రూట్, 1 చెంచా నిమ్మరసం, 1 చెంచా తేనె, పావు కప్పు స్ట్రాబెర్రీలను వేసి గ్రైండ్ చేయండి.దీనిని వడపోయకుండా అలానే తాగండి. వర్కౌట్ కి 45 నిమిషాల ముందు దీనిని తాగండి. బీట్ రూట్ జ్యూస్ లో నైట్రేట్ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ గా మారుస్తుంది. ఇది రక్తనాళాలను శాంతపరిచి విస్తరిస్తుంది.ఇందులో ప్రోటీన్ రిచ్ డ్రింక్స్ తీసుకుంటే అది మీకు అవసరమైన శక్తిని అందిస్తుంది. కండరాల తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది. మరి అలాంటి డ్రింక్స్ గురించి తెలుసుకోండి. నిమ్మరసం..

ఇది కరోనా రక్కసికి అమ్మ.. అమ్మమ్మ.. శరణం లేదు.. మూడు రోజుల్లో మరణమే..

ఇది కరోనా కాదు.. కరోనా రక్కసికి అమ్మ.. అమ్మమ్మ%ఔ% సోకిందంటే గన్‌షాటే.. నెక్స్ట్ బర్త్‌డే లేనట్టే.. శరణం లేదు.. మూడు రోజుల్లో మరణమేనంట.. మూడేళ్ల పాటు ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ పుట్టినిల్లు చైనా..ంరో ప్రాణాంతక వైరస్‌ను రూపొందిచింది.. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనావైరస్ సరిపోనట్లు.. ఇప్పుడు చైనాలోని శాస్త్రవేత్తలు కేవలం మూడు రోజుల్లో ఒక వ్యక్తిని చంపగల కొత్త వైరస్‌ను రూపొందించారు. హెబీ మెడికల్ యూనివర్సిటీలో ఈ అధ్యయనం జరిగింది. ఇది ప్రాణాంతకమైన ఎబోలా వైరస్‌ను అనుకరించేలా సింథటిక్ వైరస్‌ను ఉపయోగించింది. ఈ అధ్యయనం ఉద్దేశ్యం వ్యాధికారక గురించి లోతైన అవగాహన పొందడం అని నివేదించింది. అటువంటి ప్రయోగాల సంభావ్య ప్రమాదాలు, ప్రభావాల గురించి సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురించారు.అధిక మరణాల రేటు, తీవ్రమైన లక్షణాల కారణంగా ఎబోలా వైరస్ ప్రాణాంతక వైరస్‌లలో ఒకటిగా పరిగణిస్తారు. చివరి వ్యాప్తి 2014 -2016 మధ్య సంభవించింది. ఇది అనేక పశ్చిమ ఆఫ్రికా దేశాలను ప్రభావితం చేసింది. ఇది అనేక మరణాలకు దారితీసింది. ఇప్పుడు, హెబీ మెడికల్ యూనివర్శిటీ పరిశోధకులు ఎబోలా వైరస్‌లోని భాగాలను ఉపయోగించి వైరస్‌ను తయారు చేసేందుకు వివాదాస్పద అధ్యయనాన్ని చేపట్టారు. మానవ శరీరంపై ఎబోలా ప్రభావాలను అనుకరించే నమూనాను ఉపయోగించడం ద్వారా వ్యాధి.. పురోగతి, లక్షణాలను పరిశోధించడం దీని ఉద్దేశ్యం. ఈ బృందం ఎబోలా వైరస్ నుండి గ్లైకోప్రోటీన్ (%ఖ్ర%)ని తీసుకువెళ్లడానికి సవరించిన వెసిక్యులర్ స్టోమాటిటిస్ వైరస్ (%ఖూఎ%)ని ఉపయోగించింది. వైరస్ కణాలలోకి ప్రవేశించడానికి, సోకడానికి ఈ ప్రోటీన్ ముఖ్యమైనది.చుంచు ఎలుకల సమూహంపై ఈ ప్రయోగం నిర్వహించారు. ఇందులో ఐదు ఆడ ఎలుకలు కాగా.. ఐదు మగ ఎలుకలు ఉన్నాయి. మొత్తం 10 ఎలుకలను ఈ వైరస్‌తో ఇంజెక్ట్ చేశారు. మానవ ఎబోలా రోగుల మాదిరిగానే తీవ్రమైన లక్షణాలను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత తీవ్రమైన వ్యాధులు, బహుళ అవయవ వైఫల్యం వంటి లక్షణాలను కనుగొన్నారు. ఇది చివరికి కేవలం మూడు రోజుల్లో చిట్టెలుక మరణానికి దారితీసింది. కొన్ని చిట్టెలుకలు వాటి కళ్లలో నుంచి స్రావాలను చూపించాయని, ఇది బలహీనమైన దృష్టికి దారితీసిందని అధ్యయనం కనుగొంది. ఎబోలా వైరస్ వ్యాధి రోగులకు ఇది మరో లక్షణం..చిట్టెలుక చనిపోయిన తరువాత, పరిశోధకులు వాటి అవయవాలను కోయడం, వైరస్ ప్రభావాన్ని విశ్లేషించారు. గుండె, కాలేయం, ప్లీహము, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కడుపు, ప్రేగులు, మెదడు వంటి కణజాలాలలో వైరస్ పేరుకుపోయినట్లు కనుగొన్నారు. ఇది మానవులలో కూడా వైరస్ వినాశకరమైన ప్రభావాలను ప్రతిబింబిస్తుంది.బయోసేఫ్టీ లెవల్ 4 (%దీూ%-4) సౌకర్యాలు అవసరం లేకుండా ఎబోలా లక్షణాలను ప్రతిబింబించే జంతు నమూనాను ఏర్పాటు చేయడం అధ్యయనం వెనుక ఉన్న ఉద్దేశ్యం. ఎబోలా వైరస్ వ్యాధి చాలా తీవ్రమైన అనారోగ్యాలలో ఒకటి.. ఇది తరచుగా ప్రాణాంతకం.. దీనికి చాలా సురక్షితమైన ప్రయోగశాలలు అవసరం. ఇంజినీరింగ్ చేసిన వైరస్‌ల సహాయంతో, పరిశోధకులు తక్కువ-భద్రతా పరిసరాలలో లోతుగా అధ్యయనం చేయగల నమూనాను రూపొందించగలరు. ఇది పరిశోధనను విస్తృతంగా, అందుబాటులోకి తెస్తుంది.. దానికి చికిత్స చేయడంలో మరింత పరిధిని అందిస్తుంది.అధ్యయనం ఫలితం ఎంటంటే చర్యలు.. చికిత్సల అభివృద్ధి వేగవంతం అవుతుంది. ఇది విజయవంతం అయినప్పటికీ, ప్రమాదవశాత్తు విడుదలయ్యే ప్రమాదం లేదా వైరస్ దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నందున భద్రతాపరమైన ఆందోళనల గురించి పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కండరాల తిమ్మిరిని తగ్గించి శరీరానికి శక్తిని అందించే బెస్ట్ డ్రింక్స్ ఇవి

ఈ సమస్యని తగ్గించేందుకు ఇంట్లోనే తయారుచేసిన ఎలాంటి డ్రింక్స్ తీసుకోవచ్చో తెలుసుకోండి. మామూలుగా ఈ సమస్యల కొరకు బయట మార్కెట్ లో వివిధ రకాల రెడిమేడ్ డ్రింక్స్ దొరుకుతాయి. కానీ వాటిలో ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా షుగర్, కెఫిన్ వంటివి ఉంటాయి. అందుకే వీటి బదులు ఇంట్లోనే తయారుచేసిన డ్రింక్స్ తీసుకోవచ్చు.ఇందులో ప్రోటీన్ రిచ్ డ్రింక్స్ తీసుకుంటే అది మీకు అవసరమైన శక్తిని అందిస్తుంది. కండరాల తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది. మరి అలాంటి డ్రింక్స్ గురించి తెలుసుకోండి. నిమ్మరసం..దీని కోసం అర చెక్క నిమ్మచెక్క, 1 చెంచా తేనె, 1 గ్లాసు నీటిని తీసుకోండి. ఇప్పుడు అర చెక్క నిమ్మ చెక్కని పిండండి. 1 చెంచా తేనెతో బాగా కలపండి. వర్కౌట్ కి 30 నిమిషాల ముందు తాగండి.ఈ ప్రీ వర్కౌట్ డ్రింక్ విటమిన్ సి, మినరల్స్ తో నిండి ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్.కొబ్బరినీరు.. 1 గ్లాసు కొబ్బరి నీటిలో 1 చెంచా చియా సీడ్స్, 1 చిటికెడు సముద్రపు ఉప్పు, 1 చెంచా తేనె వేసి బాగా కలపాలి. దీన్ని 10 నిమిషాల పాటు అలానే ఉంచి వర్కౌట్ కి 30 నిమిషాల ముందు తాగాలి. కొబ్బరినీటిలో పొటాషియం సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ డీహైడ్రేషన్ ని తగ్గించడంలో ం.వర్కౌట్ టైమ్ లో తిమ్మిరిని తగ్గిస్తాయి. అలాగే వర్కౌట్ టైమ్ లో చెమట ద్వారా కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి నింపడంలో సాయపడుతుంది. బీట్రూట్ జ్యూస్.. దీనిని తయారు చేసేందుకు మిక్సీజార్ లో తరిగిన 1 బీట్ రూట్, 1 చెంచా నిమ్మరసం, 1 చెంచా తేనె, పావు కప్పు స్ట్రాబెర్రీలను వేసి గ్రైండ్ చేయండి.దీనిని వడపోయకుండా అలానే తాగండి. వర్కౌట్ కి 45 నిమిషాల ముందు దీనిని తాగండి. బీట్ రూట్ జ్యూస్ లో నైట్రేట్ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ గా మారుస్తుంది. ఇది రక్తనాళాలను శాంతపరిచి విస్తరిస్తుంది.దీంతో రక్తప్రసరణ మెరుగవుతుంది. అరటి స్మూతీ.. 1 బాగా పండిన అరటిపండు, 1 కప్పు బాదం పాలు, 1 చెంచా తేనె, 1 చిటికెడు దాల్చిన చెక్క పొడి, 1 చెంచా పీనట్ బటర్ వేసి మెత్తగా మిక్సీ పట్టండి. వర్కౌట్ కి ముందు 30 నిమిషాల ముందు తాగాలి. ఈ స్మూతీలోని కార్బోహైడ్రేట్స్, పొటాషియం తిమ్మిరిని తగ్గించి, ఆకలిని కంట్రోల్ చేస్తాయి. దీంతో పాటు వర్కౌట్ చేయడానికి అవసరమైన శక్తిని అందిస్తాయి.

బిజినెస్ వాయిస్

రాంకీ ఇన్‌ఫ్రాకు రూ.57.5 కోట్ల లాభాలు

రూ.280 కోట్ల నిధుల సమీకరణపై దృష్టి

హైదరాబాద్ : వచ్చే ఆరు మాసాల్లో రూ.280 కోట్ల నిధులు సమీకరించనున్నామని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఆర్ నాగరాజు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ ఎన్ఎస్ రావుతో కలిసి రాంకీ ఇన్‌ఫ్రా ఆర్థిక ఫలితాలను వెల్లడించారు. ఆ వివరాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో కంపెనీ నికర లాభాలు 94.67 శాతం తగ్గి రూ.57.5 కోట్లుగా నమోదయ్యాయని ఎన్ఎస్ రావు తెలిపారు. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,077.08 కోట్ల లాభాలు ఆర్జించిందన్నారు. ఇదే సమయంలో రూ.576.43 కోట్లుగా ఉన్న కంపెనీ రెవెన్యూ గడిచిన క్యూ4లో 0.83 శాతం పెరిగి 581.19 కోట్లకు చేరిందన్నారు. ఆర్థిక సంవత్సరం 202324 రాంకీ ఇన్‌ఫ్రా నికర లాభాలు 73.01 శాతం తగ్గి రూ.307.79 కోట్లుగా చోటు చేసుకున్నాయని తెలిపారు. సంస్థ వద్ద రూ.9,300 కోట్ల ఆర్డర్ బుక్ ఉందన్నారు. బుధవారం బిఎస్ఇలో ఆ సంస్థ షేర్ 7.66 శాతం పెరిగి రూ.527.85 వద్ద ముగిసింది.

నెలన్నర కనిష్టానికి రూపాయి విలువ

ముంబయి: దిగుమతిదారుల నుండి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో పాటుగా ఎన్నికల సంబంధిత భయాలతో రూపాయి విలువ నెలన్నర కనిష్టానికి పడిపోయింది. బుధవారం సెషన్‌లో 0.2 శాతం తగ్గి 83.34 వద్ద ముగిసింది. ఇంతక్రితం సెషన్‌లో ఇది 83.17 వద్ద ముగిసింది. ఏప్రిల్ 12 తర్వాత ఇదే కనిష్టం. నెలాఖరు కావడంతో చమురు దిగుమతిదారులు డాలర్ల కొనుగోళ్లను పెంచడంతో రూపాయి విలువ తగ్గిందని వెల్‌స్ట్రీట్ ఫౌండర్ సుగంధ సచ్‌దేవా పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల ఫలితాలకు ముందు రూపాయి విలువలో భారీ అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఉన్నాయన్నారు. డాలర్‌తో రూపాయి విలువ 84.20కు తగ్గొచ్చన్నారు.

సామాన్యులకు కూర'గాయాలు'.. మండిపోతున్న ధరలు

ఎవస్త్రమ్ఖుఎశ్రీవ్రాతీఅఎవం% : కూరగాయల ధరలు దడ పుట్టిస్తున్నాయి. అవి ఇప్పుడు చికెన్ ధరలతోనూ పోటీపడుతున్నాయి. ప్రత్యేకించి హైదరాబాద్‌లో టమాటా ధర రైతు బజారులోనే కిలోకు రూ.30 దాటేసింది.బహిరంగ మార్కెట్లలో కిలో టమాటా రేటు రూ.60 దాకా పలుకుతోంది. బీన్స్ రేటు కొండెక్కి కూర్చొని కిలోకు రూ.200కు చేరగా.. రైతు బజార్లలో దీని ధర రూ. 155 ఉంది. ప్రస్తుతం కేజీ గింజ చిక్కుడు ధర రూ. 85, పచ్చకాకర ధర రూ. 55, బెండకాయ ధర రూ. 45, పచ్చిమిర్చి ధర రూ. 50 ఉంది. బీరకాయ, సొరకాయ ధరలు కూడా తక్కువేం లేవు. వాటి రేటు కేజీకి రూ.60కిపైనే ఉంది. ఇక కొత్తిమీర చిన్నకట్ట ధర కూడా రూ.10 దాకా ఉంది.సాధారణంగానైతే హైదరాబాద్‌లోని హోల్‌సేల్ మార్కెట్లకు రోజుకు దాదాపు 5000 క్వింటాళ్ల కూరగాయలు(%ఎవస్త్రమ్ఖుఎశ్రీవ్రాతీఅఎవం%) వస్తుంటాయి. కానీ ఇప్పుడు సమ్మర్ సీజన్ కావడంతో అంత స్థాయిలో కూరగాయలు రావడం లేదు. ప్రస్తుతం ప్రతిరోజు దాదాపు రూ. 2800 టన్నుల కూరగాయలు మాత్రమే మార్కెట్‌కు వస్తున్నాయి. అందుకే ధరలు పెరిగిపోయాయి. ఒకవేళ ధరలు దిగి రావాలంటే నగరానికి ప్రతిరోజు అదనంగా మరో 3300 టన్నుల కూరగాయలు రావాలి. ఇది ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే విషయం కాదు. వర్షాలు కురిసి కూరగాయల సాగు పెరిగితేనే హైదరాబాద్‌లోని మార్కెట్లకు కూరగాయల రాక పెరుగుతుంది. ఖరీఫ్ పంట కాలం జూన్ నెల నుంచి మొదలవుతుంది. ఆ తర్వాతే కూరగాయల ధరలు తగ్గే ఛాన్స్ ఉంది.%ఖూశ్రీంశీ =ఖుస ఖూతీజఅఅఎ ఖవయతీఅఖుశ్రీ% : కేజ్రీవాల్‌కు షాక్.. బెయిల్ పొడిగింపు పిటిషన్ తిరస్కరణఎండలతో పాటు చికెన్ రేట్లు కూడా మండిపోతున్నాయి. కిలో చికెన్ ధర రూ.300 దాటేసింది. దీంతో మాంసాహార ప్రియులు అయ్య బాబోయ్ అంటున్నారు. ఎండల ధాటికి బ్రాయిలర్ కోళ్లు చనిపోవడం, తగినంత దాణా తీసుకోకపోవడం వంటి కారణాలతో కోళ్ల బరువు పెరగడం లేదు. అందువల్లే చికెన్ రేట్లు పెరుగుతున్నాయి. స్కిన్‌లెస్ చికెన్ రేటు కిలోకు రూ.320 దాకా పలుకుతోంది.

ఆధార్-డ్రైవింగ్ లైసెన్స్-ఎల్పీజీ సిలిండర్ ధరలు జూన్ నుండి రూల్స్ మార్పు..!

జూన్ 1 వ తేదీ నుంచి పలు కీలక నిబంధనలు అమలులోకి వస్తున్నాయి. కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్ 2024 జూన్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అంతేకాదు, జూన్ 1న నెలవారీ ఎల్పీజీ సిలిండర్ ధరల నెలవారీ సవరణ ఉంటుంది. ఆధార్ కార్డు కు సంబంధించిన అప్ డేట్ కూడా జూన్ లో ఉంది.జూన్ 1 నుంచి మారుతున్న నిబంధనలుజూన్ ప్రారంభంలో ఆధార్ కార్డు అప్‌డేట్ మార్గదర్శకాలు, ఎల్పిజి సిలిండర్ ధరలు, కొత్త డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు మొదలైన వాటికి సంబంధించిన వివిధ మార్పులను తీసుకురానుంది. ఈ మార్పులు చాలావరకు మన దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. మన ఇంటి బడ్జెట్‌ను కూడా పెంచుతాయి.ఎల్పిజి సిలిండర్ ధరల మార్పుచమురు కంపెనీలు తమ నెలవారీ ధరల సవరణ విధానంలో భాగంగా జూన్ 1 న లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పిజి) సిలిండర్ ధరలను మార్చనున్నాయి. ఎల్పిజి సిలిండర్ ధరలు ప్రతి నెలా ఒకటో తేదీన సర్దుబాటు చేయబడతాయి. ఈ కంపెనీలు మే నెలలో ఎల్పిజి సిలిండర్ల ధరను తగ్గించాయి, వాణిజ్య సిలిండర్ల ధరను మరింత తగ్గించే అవకాశం ఉంది.కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్జూన్ 1 నుంచి అమల్లోకి రానున్న పలు కొత్త డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలను రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం ప్రైవేటు శిక్షణ కేంద్రాల్లో డ్రైవింగ్ పరీక్షలు చేయించుకోవచ్చని, ప్రభుత్వ ఆర్టీవోల వద్ద పరీక్షలు చేయించుకోవాలని ఎలాంటి బలవంతం చేయబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుమతి పొందిన కేంద్రాల్లో మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలు నిర్వహించవచ్చు.మైనర్ వాహనాన్ని నడిపితే భారీ జరిమానా..కొత్త నిబంధనల ప్రకారం దాదాపు 9 లక్షల పాత ప్రభుత్వ వాహనాలను తొలగించి, కఠినమైన కార్ల ఉద్గార ప్రమాణాలను ప్రభుత్వం అమలు చేయనుంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినవారికి పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తారు. అతివేగానికి జరిమానా యథాతథంగా ఉంటుంది, కాబట్టి మైనర్ వాహనం నడిపితే విధించే జరిమానా రూ.25,000. వాహన యజమాని రిజిస్ట్రేషన్ కూడా రద్దవుతుంది.ఆధార్ కార్డ్ అప్ డేట్ఆధార్ కార్డ్ హోల్డర్లు జూన్ 14 వరకు తమ సమాచారాన్ని ఆన్ లైన్ లో ఉచితంగా అప్ డేట్ చేసుకోవచ్చు. ప్రతి అప్‌డేట్ కు రూ.50 చెల్లించడం ద్వారా వినియోగదారులు తమ ఆధార్ కార్డును ఆఫ్ లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. జూన్ 14 వరకు మైధార్ పోర్టల్లో మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉంటాయని యూఐడీఏఐ తెలిపింది.జూన్‌లో 10 రోజులు బ్యాంకులకు సెలవులు%ఔ%రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) హాలిడే క్యాలెండర్ ప్రకారం జూన్‌లో 10 రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ నిర్దేశిత సెలవు దినాలలో ఆదివారాలు, రెండవ, నాలుగవ శనివారాలు, రాజ సంక్రాంతి మరియు ఈద్-ఉల్-అధాతో సహా నెలలోని ఇతర సెలవులు ఉన్నాయి.తాజా వార్తలుమరో ఏడు మాసాల దాకా యుద్ధం కొనసాగిస్తాంతీరంపై అణుపిడుగుషార్జీల్ ఇమామ్‌కు ఉపశమనం2024 లోక్‌సభ ఎన్నికలు సంబంధిత వార్తలు

సినీ వాయిస్ CINEMA

ఊపేస్తున్న 'పుష్ప 2' రెండో పాట

పుష్ప.. పుష్పరాజ్.. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డే షేకయింది.'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు..ఇలా ఒక్కటేమిటి పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్, ఆ పుష్పరాజ్‌ని క్రియేట్ చేసిన క్రియేటర్‌గా సుకుమార్ ఒక హిస్టరీనే క్రియేట్ చేశారు. ఇప్పుడు ఆ 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోన్న 'పుష్ప 2: ది రూల్' సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ మొదలయ్యాయి. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు."వీడు మొరటోడుఅని వాళ్లు వీళ్లు.. ఎన్నెన్ని అన్నపసిపిల్లవాడు నా వాడు..వీడు మొండోడుఅని ఊరు వాడ అనుకున్నగానీమహరాజు నాకు నా వాడు..సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామే..ఇట్టాంటి మంచి మొగుడుంటే ఏ పిల్లైనా మహరా..ణే" వంటి అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాషల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక 'పుష్ప ది రైజ్' చిత్రంలో తన నటనతోమొట్టమొదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకోవడం, అలాగే మొట్టమొదటిసారిగా దుబాయ్ మ్యాడమ్ టుసార్ట్స్‌లో దక్షిణ భారతదేశ నటుడి స్టాట్యూని, గ్యాలరీని ఏర్పాటు చేయటం తెలుగు వారందరికీ గర్వకారణం. ఇలాంటి ప్రత్యేకతలు 'పుష్ప' చిత్రంతోనే సంతరించుకున్నాయి. ఇక త్వరలో'పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు. 90 సంవత్సరాల తెలుగు సినిమా చరిత్రలో మొదటిసారి తెలుగు నటుడి నటన చూసేందుకు ప్రపంచ దేశాలన్నీ ఎదురుచూస్తున్నాయంటే.. 'పుష్ప' ఇంపాక్ట్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటించిన ఈ చిత్రానికికథ-కథనం-దర్శకత్వం: సుకుమార్.బినిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్సినిమాటోగ్రాఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్సంగీతం: దేవి శ్రీ ప్రసాద్ప్రొడక్షన్ డిజైనర్: %బా%. రామకృష్ణ %-% మోనిక నిగొత్రేలిరిసిస్ట్: చంద్రబోస్సీఈఓ: చెర్రీబ్యానర్స్: మైత్రి మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్



భారతీయుడు 2' పాట విడుదల

కమల్ హాసన్, శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న 'భారతీయుడు 2' చిత్రం నుండి తాజాగా 'చెంగల్వ చేయందేనా..' అనే పాటను చిత్రబృందం విడుదల చేసింది. అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యంలో రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను అబ్బి, శ్రుతికా సముద్రాల పాడారు. లైకా ప్రొడక్షన్స్‌తో పాటు రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ఇది. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం రిలీజ్ అవుతోంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'.. కుటుంబమంతా కలిసి చూడొచ్చు

విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం త్వరలో విడుదలకానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. మే 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కృష్ణ చైతన్య సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ముచ్చటించారు. 'త్రివిక్రమ్ గారి సూచనతో విశ్వక్‌కి ఈ కథ చెప్పాను. అలా ఈ సినిమా ప్రయాణం మొదలైంది. ప్రాంతాలను బట్టి కాకుండా మనుషులను బట్టి నేరాలు జరుగుతాయి. ఆ ఆలోచన నుంచి పుట్టినదే ఈ కథ. అయితే ఇది కల్పిత కథ. విశ్వక్ కోసం కథలో ఎటువంటి మార్పులు చేయలేదు. విశ్వక్ నెల రోజుల లోపులోనే గోదావరి మాండలికాన్ని నేర్చుకొని షఉటింగ్‌లో పాల్గన్నాడు. మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ వచ్చింది. కుటుంబమంతా కలిసి చూడొచ్చు. యువన్ శంకర్ రాజా సినిమాకి కావాల్సిన అద్భుతమైన సంగీతాన్ని అందించారు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సినిమాకి ఏం కావాలో అవన్నీ సమకూర్చారు'.

మహారాగ్ని' చిత్రం టీజర్ విడుదల

జాతర సందడిగా జరుగుతోంది. అమ్మవారి తల్లి సాక్షిగా కొందర్ని రఫ్ఫాడించింది ఆ మహిళ. అమ్మవారిలా ఆమె ఉగ్రరూపం దాల్చిన తీరుకి ఎదుట ఉన్నది ఎవరైనా వణికిపోవాల్సిందే. ఆ మహిళ పాత్రలో కాజోల్ చేసిన ఫైట్‌తో విడుదలైంది 'మహారాగ్ని' చిత్రం టీజర్. ఇంకా ఈ టీజర్‌లో ప్రభుదేవా ఫైట్ చేస్తూ, ఏదో పగతో ఉన్నట్లు సంయుక్తా మీనన్, సీనియర్ నటుడు నసీరుద్దీన్ షా ఓ రోల్‌లో కనిపించారు. కాజోల్, ప్రభుదేవా లీడ్ రోల్స్‌లో నసీరుద్దీన్ షా, సంయుక్తా మీనన్, జిషు సేన్ గుతా, ఆదిత్యా సీల్ ఇతర పాత్రల్లో నటిస్తున్న చిత్రానికి 'మహారాగ్ని' టైటిల్ ఖరారు చేశారు. 'క్వీన్ ఆఫ్ క్వీన్స్' (రాణులకే రాణి) అనేది ట్యాగ్‌లైన్. ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ కాజోల్ పాత్రను ఉద్దేశించి పెట్టి ఉంటారని ఊహించొచ్చు. నిర్మాత చరణ్ తేజ్ ఉప్పలపాటి దర్శకత్వంలో వెంకట అనీష్ దొరిగిల్లు నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా మూవీ టీజర్‌ని విడుదల చేశారు.

క్రీడా వాయిస్

మూడోరౌండ్‌కు అల్కరాజ్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీపారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్ ప్రవేశించాడు. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 3వ సీడ్ అల్కరాజ్ 6-3, 6-4, 2-6, 6-2తో డీ-జంగ్(ఫ్రాన్స్)ను ఓడించాడు. మరో పోటీలో 9వ సీడ్ సిట్సిపాస్(గ్రీక్) 6-3, 6-2, 6-7(2-7), 6-4తో అల్టిమేయర్(జర్మనీ)పై చెమటోడ్చి నెగ్గాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 8వ సీడ్ అన్స్ జబీర్ మూడోరౌండ్‌లోకి ప్రవేశించారు. జబీర్ 6-3, 1-6, 6-3తో సెర్జెన్నో(కొలంబియా)ను ఓడించింది. మరో పోటీలో 21వ సీడ్ ఫ్రాన్స్‌కు చెందిన గార్సియా అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. గార్సియాపై అమెరికాకు చెందిన కెనిన్ 6తి3, 6తి3తో వరుససెట్లలో విజయం సాధించింది. మరో పోటీలో 26వ సీడ్ బుట్టర్(ఇంగ్లండ) 6-4, 5-7, 4-7తో బడోసా(స్పెయిన్) చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది.

టాప్‌లోనూ సూర్యకుమార్

ఆల్‌రౌండర్ల జాబితాలో అక్షర్ పటేల్‌కు మూడో ర్యాంక్‌దుబాయ్: ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా మిస్టర్ 360డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 బ్యాటర్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 861 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత ఫిల్ సాల్ట్(ఇంగ్లండ్) 788 పాయింట్లు, మహ్మద్ రిజ్వాన్(పాకిస్తాన్) 769 పాయింట్లు, బాబర్ ఆజం 761పాయింట్లు, మార్‌క్రమ్(దక్షిణాఫ్రికా) 733 పాయింట్లు టాప్5లో ఉన్నారు. ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ ఒక ర్యాంకు మెరుగుపరచుకుని ఏడో స్థానానికి చేరుకున్నాడు. ఇక వెస్టిండీస్ స్టార్ బ్రాండన్ కింగ్ ఏకంగా ఐదుస్థానాలు ఎగబాకి ఎనిమిదో ర్యాంకు సాధించాడు. టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపాడు. టీ20 మెన్స్ ర్యాంకింగ్స్ ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ ?తొలిసారిగా మూడో స్థానం సంపాదించాడు. బౌలర్ల జాబితాలో ఇంగ్లండ్ స్టార్ ఆదిల్ రషీద్, శ్రీలంక కీలక ఆటగాడు వనిందు హసరంగ తర్వాతి స్థానం ఆక్రమించాడు. వెస్టిండీస్ లెఫ్టార్మ్ స్పిన్నర్ అకీల్ హొసేన్ దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో తేలిపోవడంతో ఐదు స్థానాలు దిగజారగా.. అతడి స్థానాన్ని అక్షర్ పటేల్ భర్తీ చేశాడు. ఇక టీమిండియా నుంచి మరో స్పిన్నర్ రవి బిష్ణోయి టాప్-5లో చోటు దక్కించుకోవడం విశేషం.

ప్రాక్టీస్.. ప్రాక్టీస్?

టి20 ప్రపంచకప్‌కు టీమిండియా సిద్ధం
1న బంగ్లాదేశ్‌తో ఏకైక ప్రాక్టీస్ మ్యాచ్

న్యూయార్క్: ఐసిసి టి20 ప్రపంచకప్‌కు టీమిండియా ఆటగాళ్లు సిద్ధమౌతున్నారు. జట్టు సభ్యులంతా న్యూయార్క్‌కు చేరుకోవడంతో బుధవారం ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగమయ్యారు. టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియా ఏకైక వార్మప్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో జూన్ 1న తలపడనుంది. ఈ మ్యాచ్ న్యూయార్క్ వేదికగా జరగనుంది. ప్రాక్టీస్ సందర్భంగా జట్టు బలాబలాలు, బలహీనతలు, అవకాశాల గురించి కెప్టెన్, కోచ్ ప్రధానంగా దృష్టి సారించారు. ఇక టీమిండియా టి20 ప్రపంచకప్‌లో మరోసారి టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. చాలాకాలంలో టీమిండియాకు అందని ద్రాక్షలా ఉన్న ఐసిసి ట్రోఫీని ఈసారి తప్పక సాధించాలన్న దృఢ సంకల్పంతో ఆటగాళ్లంతా కసరత్తు చేస్తున్నారు. ఐసిసి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్లోకి రెండుసార్లు ప్రవేశించిన టీమిండియా రెండుసార్లు ఫైనల్లోకి చతికిలపడి రన్నరప్‌కే పరిమితమైంది. అలాగే 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరిన టీమిండియా.. ఆసీస్ చేతిలో ఓడింది. ఇక 2022 టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకోవడంలో టీమిండియా విఫలమైంది. ఈ క్రమంలో 9వ టి20 ప్రపంచకప్‌లో టీమిండియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న అమెరికా, వెస్టిండీస్ పిచ్‌లు పేసర్లకు స్వర్గధామాలు. ఈ ఏడాది జనవరిలో బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టి20లో టీమిండియా 212 పరుగుల భారీ స్కోర్‌ను కాపాడుకోలేకపోయింది. చివరకు సూపర్ ఓవర్లో గెలిచి ఊపిరి పీల్చుకుంది. ఈ క్రమంలో టి20 ఫార్మాట్‌లో భారీస్కోర్లు నమోదైనా ఫలితం ఏ నిమిషంలోనైనా తరుమారయ్యే అవకాశముంది.ఆటగాళ్లు లేక మైదానంలోకి కోచ్, చీఫ్ సెలక్టర్ కూడా..మరో మూడురోజుల్లో టి20 ప్రపంచకప్ ప్రారంభం కానుండగా.. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఇంకా న్యూయార్క్‌కు చేరుకోలేదు. దీనికి ప్రధాన కారణం కొందరు ఆటగాళ్లు ఐపిఎల్‌లో ఆడటం కాగా.. మరికొందరు గాయాలబారిన పడడం. బుధవారం నమీబియాతో జరగాల్సిన వార్మప్ మ్యాచ్‌కు ఆస్ట్రేలియాకు కనీసం 11మంది కూడా అందుబాటులో లేకుండాపోయారు. దీంతో నమీబియాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ, ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ మైదానంలోకి దిగారు. వారితోపాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఫీల్డింగ్ చేశారు. జూన్ 5లోగానే కమిన్స్‌తోపాటు ఇతర క్రికెటర్లు విండీస్‌కు చేరుకుంటారు. ఆ రోజే ఆస్ట్రేలియా జట్టు ఒమన్‌తో గ్రూప్ లీగ్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఇక ఐపిఎల్‌లో పెద్దగా ఆకట్టుకోని డేవిడ్ వార్నర్ తన మునుపటి ఫామ్‌ను అందుకున్నాడు. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు ఏడు వికెట్ల తేడాతో నమీబియాను చిత్తుచేసింది. పోర్ట్‌స్పెయిన్ వేదికగా జరిగిన వార్మప్ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన నమీబియా 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 119పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 10ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. వార్నర్(54నాటౌట్)అర్ధసెంచరీకి తోడు టిమ్ డేవిడ్(23), వేడ్(12నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. నమీబియా బ్యాటర్లలో వికెట్ కీపర్ గ్రీన్(36) బ్యాటింగ్‌లో రాణించగా.. ఆసీస్ బౌలర్లు జంపాకు మూడు, హేజిల్‌వుడ్‌కు రెండు వికెట్లు దక్కాయి. నమీబియాను 119/9 స్కోరుకే కట్టడి చేసిన ఆసీస్.. లక్ష్య ఛేదనలో కేవలం 10 ఓవర్లలోనే పూర్తి చేసింది. డేవిడ్ వార్నర్ 21 బంతుల్లో 54 పరుగులు చేశాడు. టిమ్ డేవిడ్ (23), మ్యాథ్యూ వేడ్ (12బి) దంచేశారు. ఈ మ్యాచ్ ఫీల్డింగ్ సమయంలో కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయం కారణంగా మధ్యలోనే డగౌట్‌కు వెళ్లాడు. అయితే, తన ఇంజూరీ పెద్ద సమస్య కాదని ఆ తర్వాత మార్ష్ వెల్లడించాడు.

సింధు శుభారంభం

సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

సింగపూర్: సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో పివి సింధు శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సింధు వరుససెట్లలోనూ డెన్మార్క్ షట్లర్‌ను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. తొలిరౌండ్‌లో సింధు 21-12, 22-20తో కేవలం 44 నిమిషాల్లోనే హెూమార్క్(డెన్మార్క్)ను ఓడించింది. రెండోరౌండ్‌లో సింధుకు గట్టి ప్రతిఘటన ఎదురుకానుంది. స్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్‌తో సింధు తలపడనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణరు రారు మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో గెలుపొందగా.. లక్ష్యసేన్ టాప్‌సీడ్ అక్సెల్సన్ చేతిలో పోరాడి ఓడాడు. ప్రణయ్ 21-9, 18-21, 21-9తో కర్రాజి(జర్మనీ)ని చిత్తుచేయగా.. లక్ష్యసేన్ 13-21, 21-16, 13-21తో అక్సెల్సన్ చేతిలో ఓడాడు. రెండోరౌండ్‌లో ప్రణయ్.. జపాన్‌కు చెందిన నిషిమోటోతో తలపడనున్నాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్య వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com